# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 10, మే 2023 | 16 పేజీలు


# సంక్షోభంలో మామిడి రైతులు

2 లో..

అకాల వర్షాలకు మంగు వచ్చిన మామిడి కాయలు

గిట్టుబాటు ధర లభించని వైనం

నష్టపోయిన మామిడి రైతులు

పరిహారం చెల్లించాలని డిమాండ్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** ప్రతి ఏటా మామిడి రైతులు ఏదో ఒక కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారు. మామిడి తోటల సాగు వద్దనుకుంటూనే మరోవైపు భగవంతుడిపై భారం వేసి కాలం కలిసి రాకపోతుందా అనే ఆశతో ముందడుగు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అకాల వర్షాలు, ఈదురుగాలులు మామిడి రైతులను అగాధంలోకి నెట్టివేస్తున్నాయి. ఏమి చేయాలో అర్థం కాక లబోదిబోమంటున్నారు. ఏప్రిల్ నెలాఖరు నుండి ప్రతి రోజు ఎక్కడో ఒక చోట ఈదురుగాలులు వీచడం, అకాల వర్షాలు కురవడం మామిడి రైతులు సంక్షోభంలో కూరుకుపోయారు. అప్పుల బారిన పడ్డారు. ప్రధానంగా కౌలు రైతుల పరిస్థితి ఆగమ్యగోచరం, వర్ణనాతీతం. పగబట్టినట్లుగా ఈదురుగాలులు, అకాల వర్షాలు కురవడం మామిడి రైతులను కుదేలు చేశాయి. ఈదురుగాలులకు మామిడి కాయలు నేలరాలగా అకాల వర్షాలకు మామిడి కాయలకు మంగు వచ్చింది. దీంతో మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో అల్ఫోర్స్ విజయకేతనం

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులతో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో అన్ని విభాగాల్లో అల్ఫోర్స్ విజయ ఢంకా మోగించిందనీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి తెలిపారు.



2లో...

## ఈదురుగాలులతో అకాల వర్షం..

# అపార నష్టం

**జమ్మికుంట, ప్రభాతవార్త:** ఉత్తర తెలంగాణ ప్రాంతంలో గత 15 రోజులుగా అన్నదాతలు అకాల వర్షాలు, ఈదురుగాలులతో ఆవేదన చెందుతున్నారు. వరి కోతలకు ఆటంకాలతో సతమవుతుండగా, మంగళవారం సాయంత్రం 5గంటల ప్రాంతంలో హుజురాబాద్ డివిజన్ లోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమాలాపూర్, ఎల్కతుర్తి, శంకరపట్నం మండలాల పరిధిలో పెనుగాలుల బీభత్సం సృష్టించాయి.



2 లో..

## ఇంటర్ ఫలితాలలో ఎస్‌విజెసి విద్యార్థులు విజయదుందుభి



8లో...







# పదవ తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ ప్రభంజనం

మొదటి పేజి తురువాయి..

### - 106 మంది విద్యార్థులకు 10 జీపీఏ

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** పదవ తరగతి 2023 ఫలితాలలో అల్ఫోర్స్ అఖండ విజయం సాధించిందని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం కొత్తపల్లి అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్‌లో ప్రెస్ మీట్ నిర్వహించి నరేందర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో 106 మంది విద్యార్థులకు 10 జీపీఏ, 96 మందికి 9.8 జీపీఏ, 77 మందికి 9.7 జీపీఏ, 1 విద్యార్థి 9.6 జీపీఏ, 71 మందికి 9.5 జీపీఏ సాధించినట్లు తెలిపారు. ఏ జీపీఏ పైన 463 మంది విద్యార్థులు అల్ఫోర్స్‌లోనే ఉండడం విశేషమన్నారు. అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ అదేవిధంగా విద్యార్థుల కృషి వల్ల ఇంతటి ఘన విజయంను సాధించడం జరిగిందన్నారు. విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందిస్తూ సంచలన విజయాలను సాధిస్తూ తెలంగాణలో అల్ఫోర్స్ తనకుతానే సాటి అని అల్ఫోర్స్ పదవ తరగతి ఫలితాలు మరోసారి నిరూపించాయనీ స్పష్టం చేశారు. ఫలితాలలో అత్యుత్తమ జీపీఏలు సాధించిన అల్ఫోర్స్




విద్యార్థులను ఆయన అభినందించారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహాన్ని అందిస్తున్న తల్లిదండ్రులకు, ప్రతి సంవత్సరము అల్ఫోర్స్ విజయపరంపరను కొనసాగించడానికై ఆహోర్నిశలు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో సిద్దార్థ విద్యార్థుల విజయకేతనం

మొదటి పేజి తురువాయి..

**కరీంనగర్ ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన పదవ తరగతి వార్షిక ఫలితాలలో కరీంనగర్ నగరంలోని సిద్దార్థ ఉన్నత పాఠశాల విద్యార్థులు పది ఫలితాలలో విజయ కేతనం ఎగురవేశారని సిద్దార్థ విద్యా సంస్థల అకాడామిక్‌డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి తెలిపారు. నగరంలోని మంకమ్మతోట భగత్‌నగర్ లోని పాఠశాలల విద్యార్థులు 11 మంది 10 జిపిఏలను సాధించి విజయ దుందుబి మోగించి ప్రభంజనం సృష్టించారని తెలిపారు. 14 మంది విద్యార్థులు 9.8 జిపిఏ, 21 మంది విద్యార్థులు 9.7 జిపిఏ, 125 మంది విద్యార్థులు 9.0 జిపిఏ, సాధించారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం మొత్తం 238 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను పుష్పగుచ్చాలు అందజేసి పాఠశాల యాజమాన్యం, అకాడామిక్ డైరెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సంఖ్యలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబర్చారనిఅన్నారు. పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు అందించిన సహకారంతో విద్యార్థులు అత్యున్నత విద్యా ప్రమాణాలను కైవసం చేసుకున్నారని అన్నారు. కార్పోరేట్ వ్యవస్థలకు దీటుగా ప్రతియేటా అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నామని అన్నారు. విద్యారంగ వ్యవస్థలో 30 సంవత్సరాలకు పైగా సుదీర్ఘ అనుభవం ఉండి, విద్యా వ్యవస్థలను నిర్వహిస్తున్నమని అన్నారు. తమ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రభుత్వేతర సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ దేశ విదేశాలలో స్థిరపడి ఉన్నత స్థానాలలోఉన్నారని అన్నారు.



### చొప్పదండిలో తమ బ్రాంచి ప్రారంభం

చొప్పదండి పట్టణ ప్రజలకు సమీపంలో ఉన్న గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తమ సిద్దార్థ విద్యా సంస్థను చొప్పదండలో ఏర్పాటు చేస్తున్నట్లు సిద్దార్థ విద్యా సంస్థల డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి తెలిపారు. 2023 జూన్ నుండి ప్రారంభమయ్యే విద్య సంవత్సరంలో తమ పాఠశాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పోరేట్‌కు దీటుగా విద్యను అందించి వారిలోని ప్రతిభను నలుదిశల చాటాలనే సంకల్పంతో చొప్పదండిలో పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చొప్పదండి పట్టణ విద్యార్థులతో పాటు సమీప గ్రామాలలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# అగ్గిమల్ల గ్రామంలో బీరప్ప జాతర

### అంబేద్కర్ భవన్ నిర్మాణానికై భూమి పూజ

### పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలోని బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవం మహాంకాళి భోనాల జాతర బుధవారం నిర్వహించగా మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను అంబేద్కర్ సంఘ నాయకులు సన్మానించి, పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం డా. బిఆర్



అంబేద్కర్ భవన నిర్మాణ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ (అంబేద్కర్ భవన్) నిర్మాణ పనులు గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోస్కుల జలేంధర్, ఎంపిపి నక్క శంకరయ్య, వైస్ ఎంపిపి ఆవుల సత్యం, గొల్లపల్లి ప్యాక్స్ చైర్మన్ డా. రాజసుమన్‌రావు, చెందోళి ప్యాక్స్ చైర్మన్ మాధవరావు, వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి, ఎఎంసి చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు, వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లం రమేష్, సర్పంచ్ కొక్కు లచ్చవ్వ, ఉప సర్పంచ్, అంబేద్కర్ యువజన సంఘం ప్రెసిడెంట్ నల్లపోచయ్య, వైస్ ప్రెసిడెంట్ శంకరయ్య, బిఆర్ఎస్ నాయకులు కొక్కు అంజి, ఎఎంసి డైరెక్టర్ కొత్తరెడ్డి, అంబేద్కర్ సంఘ నాయకులు, అంబేద్కర్ యూత్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనంతపల్లిలో పోచమ్మ బోనాల పండుగ

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో బుధవారం పోచమ్మ బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం గ్రామస్తులు పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా మహిళలు ఇంటికొక బోనాన్ని డప్పు చప్పుళ్ల మధ్య పోచమ్మ తల్లికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోచమ్మ బోనాల వేడుకల్లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి, సర్పంచ్ ఐతం దేవేంద్ర వెంకటేశం, మూడపల్లి సర్పంచ్ చిలుక అంజిబాబు, బైరగోని రమేష్‌గౌడ్, ఉపసర్పంచ్ మెరుపుల పర్శరాములుగౌడ్, నాయకులు తొట్ల మోహన్, ఐతం శ్రీనివాస్, మహేష్, భూమేష్, రాజమల్లు, మల్లేశం, శ్రీనివాస్‌గౌడ్, ఐతం నవీన్, స్వర్గం కిరణ్, వంశీ, రాజయ్య, తొట్ల మల్లేశం, కాశ శ్రీనివాస్, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

మొదటి పేజి తురువాయి..

### - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ల తీరును పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత పంట కొనుగోలు చేశారు, ఇంకా ఎంత కొనాల్సి ఉంది.. తదితర వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యంను తీసుకువచ్చిన వెంటనే తేమశాతం పరిశీలించి నిర్ణీత తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోళ్లు నిర్వహించాలని, ఒ.పి.యం.ఎస్‌లో వివరాలు నమోదు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో హమాలీల కొరత లేకుండా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యంను వెంటనే లోడింగ్ రైస్ మిల్లులకు తరలించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి బుద్ధనాయుడు, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఢిల్లీ డిఫెన్స్ విద్యార్థుల ప్రతిభ




**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** ఇంటర్ ఫలితాలలో ఢిల్లీ జూనియర్ కాలేజ్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించడం జరిగిందనీ కళాశాల చైర్మన్ కొత్త సతీష్‌రెడ్డి తెలిఆపరు. కరీంనగర్ రేకుర్తిలో ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ ప్రెస్‌మీట్ నిర్వహించి, వివరాలను ఆయన వెల్లడించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో పల్లె రిశ్వంత్ 465, లద్దె శివరాజ్ 462 మార్కులు సాధించారనీ తెలియజేశారు. అదేవిధంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో సుధావేణి రాజేష్ 983, యాగండ్ల మహేష్ 978 మారేఉ్కలు సాధించారని తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలను విద్యార్థులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ, జూనియర్ కాలేజ్ అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మంత్రి హామీతో సమ్మె విరమించిన

# పంచాయితీ కార్మికులు

### - రేపటి నుండి యథా విధిగా విధుల్లో చేరాలని ఆదేశం

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** గత అయిదు రోజుల నుండి పంచాయితీ కార్మికులు, సిబ్బంది, కారోబార్లు న్యాయపర సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె గురించి పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సానుకూలంగా స్పందిచారని, హైదారాబాద్ సెక్రటేరియట్లో డిప్యూటీ కమిషనర్‌తో జరిగిన చర్చల్లో చర్చించిన అనంతరం మీ యొక్క సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని, మీ సమస్యలను సీఎం పరిశీలించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని, ప్రస్తుతం మీరు చేస్తున్న సమ్మెను విరమణ చేసుకోవాలని మంత్రి తెలిపిట్లు కారోబార్ల యూనియన్ నాయకులు తెలిపారు. మంత్రి మాట మీద సమ్మెను విరమిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి బింగి గణేష్, సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు కనుకయ్య, శ్రీధర్‌లు తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హామీతో పంచాయితీ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.



## ఎస్ఎస్‌సి లో మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన పోత్కపల్లి పాఠశాల విద్యార్థులు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు పరీక్షలు రాయగా బుధవారం పరీక్ష ఫలితాలు విడుదల చేయగా మండలంలోని మొదటి, రెండవ ర్యాంకులు పోత్కపల్లి జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు సాధించారు. మొదటి రెండవ ర్యాంకులు సాధించిన విద్యార్థులు పుల్లూరి హరిచరణ్ 9.8, రాసాల అమూల్య 9.7, మండలంలోని పాఠశాల వారిగా సాధించిన ర్యాంకులు తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఎన్. సన్విత 9.3, బి. సంధ్య 9.2, కనగర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో డి. నవీన్ కుమార్ 9.3, అమిశ్విత, వైష్ణవి లకు 9.0 కొలనూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో కరిమున్నీసా భేగం, కె. హరినిధి లకు 9.0, ఓదెల జిల్లా పరిషత్ పాఠశాలలో పసేడ్ల సాగర్ 8.7, కుక్కల ఆకాష్ 8.3, ఓదెల కస్తూరిబా పాఠశాలలో జె. కళ్యాణి 8.3, జె. కీర్తన 8.0, గుంపుల జిల్లా పరిషత్ పాఠశాలలో ఏ. సిరివెన్నల 8.3, ఏ. హర్ష 7.5 జిపిఏ ర్యాంక్ సాధించారు. వీరికి ఎంఈవో ఆరెపల్లి రాజయ్య, పోత్కపల్లి ప్రధానోపాధ్యాయులు మిడిదొడ్డి సమ్మయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎండీ. జావిద్, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ మాధవి, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికి మధురస్మృతులే

శంకరపట్నం, ప్రభాత వార్త:

ఆనాటి జ్ఞాపకాల ఎప్పటికి మధురస్మృతులే (1993 – 1994) నాటి విద్యార్థులు ఈనాటి పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. మండలంలోని తాడికల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 – 94 మధ్య పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో స్థిరపడిన వారు పాఠశాలను సందర్శించి లక్ష్మి ప్రసన్న ఒకేచోట కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనాటి మరపురాని మధురమైన సంఘటనలు, చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకుని అధ్యంతం ఉల్లాసంగా, సంతోషంగా గడిపారు. నాటి గురువులను ఘనంగా సత్కరించారు. దాదాపు 30 ఏళ్ళ తర్వాత ఈ ఆత్మీయ సమ్మేళనం వారంతా ఏర్పాటు చేసుకున్నారు. అదే చదువులమ్మ ఒడిలో నేడు గుర్తుకొస్తున్నాయి అంటూ ఆనంద భాష్పాలతో వారి గత అనుభవాలను నెమరు వేసుకున్నారు. క్లాస్‌మేట్స్, బెంచ్‌మేట్స్ లు ఆత్మీయ ఆలింగనం తో ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు. ఆనాటి అధ్యాపకులు తమ పట్ల చూపిన అభిమానానికి ఆపూర్వ విద్యార్థులు నమస్కార వదనంతో సంస్కారం మేళవించి ఘనంగా సత్కరించి గౌరవించారు. ఆనాటి విద్యార్థులకు చదువు చెప్పిన అప్పటి గురువు తాటిపల్లి రామయ్య, కాసు ఐలయ్య, శ్యామ్ సుందర్ శాలువాలతో సన్మనం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... చదువు చెప్పిన గురువులను మరిచిపోకుండా వారిని గౌరవించడం మన బాధ్యతగా భావించి సత్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు



## కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతి నిర్వహణకు ఇంచార్జీ అధికారులు

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 12 నుండి 15 వరకు జరిగే పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల నిర్వహణకు జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఉత్సవాల సందర్భంగా వేలాదిగా తరలివచ్చే భక్తులు హనుమాన్ దీక్ష పరులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వివిధ శాఖల అధికారులతో జయంతి విజయవంతం చేసేందుకు అధికారులకు బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఆలయానికి దీక్షస్వాములు విరమణ కు వచ్చే భక్తులకు అందుబాటులో అన్ని వసతులు ఏర్పాట్లను కల్పించేందుకు గాను ఆలయంలో పలు విభాగాలలో అధికారులకు బాధ్యతలను అప్పగించారు. జయంతి సందర్భంగా పోలీస్ భద్రత, కొనేరు మాల విరమణ తలనీలాలు గెస్ట్ హౌస్ తాగునీరు బస్ రవాణా శానిటేషన్, వైద్య శిబిరాలు వంటి ప్రధానమైన 17 విభాగాలను గుర్తించి వాటి బాధ్యతలను జిల్లాలోని పలువురు ఎంపిడివో తహాశీల్దార్‌లకు అప్పగించారు. వీరికి తోడుగా కో ఆర్డినేషన్ అధికారిగా జిల్లా స్థాయి అధికారులను కూడా నియమించారు. వీరంతా ఈనెల 12 నుండి 15 వరకు తమ విధులను నిర్వహించాల్సి ఉంటుంది.

**-- ఆలయంలో 15 వరకు అర్జిత సేవలు నిలిపివేత....**

పెద్ద హనుమాన్ జయంతి దృష్ట్యా ఆలయంలో ఈనెల 12 నుండి 15 వరకు అన్ని రకాల అర్జిత సేవలను నిలిపివేస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆత్మగౌరవం ఉంటే ఎమ్మెల్యేపై కేసు పెట్టాలి

### - లేకపోతే రాజీనామా చేయాలి

### - టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.



దళితుడైన రామగుండం మేయర్ ఆత్మగౌరవ ఉంటే రామగుండం ఎమ్మెల్యేపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలని, చాతకాకపోతే రాజీనామా చేయాలని తెలంగాణ లేబర్ పార్టీ అధ్యక్షుడు గొర్రె రమేష్ అన్నారు. గోదావరిఖనిలోని మేదర్‌బస్తీలో గల టిఎల్‌పి ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితుడైనందుకే మేయర్‌కు రామగుండం నవ నిర్మాణ సభ, రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రారంభోత్సవం సందర్భంగా అవమానం జరిగిందని, బహిరంగ సభ సభ సందర్భంగా స్టేజీ మీద కూర్చున్న వరుసలో గానీ, రామగుండం కమీషనరేట్ నూతన భవనం ప్రారంభోత్సవంలో గానీ మేయర్ ఎక్కడా కనిపించలేదని, స్టేజీ మీది మంత్రులు, ఎమ్మెల్యేలు, చైర్మన్లు, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు కూర్చున్నారని, అక్కడ మేయర్ ఎక్కడా కూర్చోకుండా, కనపడకుండా రామగుండం ఎమ్మెల్యే చేసిన చర్యలతో యావత్ దళిత జాతిని అవమాన పరిచాడని అన్నారు. సమావేశంలో నాయకులు మందల మొగిలి, జి.అఖిల్ వర్మ ఉన్నారు.

## పది ఫలితాల్లో ప్రతిభ చాటిన కెజిబివి విద్యార్థినీలు

ముత్తారం, ప్రభాతవార్త.



పది ఫలితాల్లో ముత్తారం కెజిబివికి చెందిన విద్యార్థినీలు తమ ప్రతిభను చాటారు. మొత్తం 15 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. నీలం విద్యశ్రీ 8.2జిపిఎ, రాజనాల రేష్మలత 8.0జిపిఎతో టాపర్లుగా నిలిచారని ప్రిన్సిపాల్ ఎస్.కమల తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన వారిని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్.కమల అభినందించారు.

## పది ఫలితాల్లో ట్రినిటి హవా

### - రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పదవ తరగతి ఫలితాల్లో పెద్దపల్లి ట్రినిటి పాఠశాల విద్యార్థుల హవా కొనసాగింది. బుధవారం విడుదల అయిన పదవ తరగతి ఫలితాల్లో ట్రినిటి విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. 32 మంది 10 జిపిఎ సాధించారు. వీరిలో కె.రిషి, ఎం.శశికాంత్, కె.సూర్యతేజ, కె.విజయ్ కుమార్, టి.అశ్విత, జి.హరిణి, ఎం.హిమాని, పి.మల్లిక, కె.మనస్విని, కె.మయూక, బి.నాగజ్యోతిక, ఎ.సహస్ర, ఎం.సాయి, అక్షయ్, టి.సాయి, హర్షిని, పి.సంజన, ఎ.సంజనతోపాటు పలువురున్నారు. 33 మంది 9.8జిపిఎ, 46 మంది 9.7జిపిఎ, 33 మంది 9.5జిపిఎ, 40 మంది 9.3జిపిఎ, 38 మంది 9.2జిపిఎ, 245 మంది 9.0జిపిఎ సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, అధ్యాపక బృందం ఉన్నారు.

## హనుమాన్ మాలధారులకు ముదిరాజ్ నేతల అన్న సంతర్పణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



హనుమాన్ మాలధారణ వేసిన దీక్షాకారులకు ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కలవేన రాజేశం అన్నసంతర్పణ చేశారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బుధవారం జరిగిన బిక్ష కార్యక్రమంలో అఖండ భజన, పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కలవేన రాజేశం మాట్లాడుతూ తనను ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షునిగా నియమించి, తమ జాతికి సేవ చేసే అవకాశం కల్పించిన ముదిరాజ్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి ఉమ్మడి కరీంనగర్ అధ్యక్షులు ఉస్తెం శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర మ్యారేజ్ బ్యూరో జెఏసి అధ్యక్షుడు ధర్మేందర్ తదితరులు రాజేశంను సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కారుపాలక రమేష్, కొలిపాక లక్ష్మినర్సయ్య, గుండా లక్ష్మణ్, కారుపాకల సరోజ, పసెడ్ల శ్రీనివాస్, చొప్పరి రాజయ్య తదితరులున్నారు.

## పదవ తరగతి పరీక్ష పలితాల్లో సిద్దార్థ విద్యా సంస్థల విద్యార్థుల అత్యంత ప్రతిభ

### - పది జిపిఏ సాదించిన 9 మంది విద్యార్థులు... వంద శాతం ఉత్తీర్ణత

సిరిసిల్ల బ్యూరో, మే 10, ప్రభాతవార్త :











పదవ తరగతి పరీక్ష పలితాల్లో సిద్దార్థ ఇంగ్లీషు మీడియం విద్యా సంస్థలు అత్యంత ప్రతిభను కనబర్చాయి. బుదవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష పలితాల్లో సిరిసిల్ల పట్టణంలోని శివనగర్, పత్తిపాక వీది సిద్దార్థ విద్యార్థినీ, విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాదించి రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారు. సిద్దార్థ ఇంగ్లీషు మీడియం హైస్కూల్స్ విద్యార్థులు తొమ్మిది మంది పది జిపిఏ సాదించారని పాఠశాల కరస్పాండెంట్ నాగుల సంతోష్ తెలిపారు. అలాగే రెండు స్కూల్స్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాదించామని 9.8 జిపిఏ 11 మంది, 9.7 జిపిఏ 12, 9.5 జిపిఏ 16 మంది, 9.0 జిపిఏ సాదించిన విద్యార్థినీ, విద్యార్థులు వంద మంది ఉన్నారని తెలిపారు. అత్యధిక ర్యాంకులు సాదించాడానికి కృషి చేసిన ఉపాద్యాయులు, తల్లిదండ్రులకు సంతోష్ కృతజ్ఞతలు తెలిపారు. సంస్థలు స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఏకదాటిగా ప్రతి సంవత్సరం అత్యధిక గ్రేడ్‌లు సాధిస్తూ సిరిసిల్ల ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలపడం గర్వంగా ఉందన్నారు. ఇదంత కేవలం విద్యార్థులు, ఉపాద్యాయుల దీక్షతోనే సాద్యమైందన్నారు. రానున్న కాలంలో సిద్దార్థ విద్యా సంస్థలను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో కోరుట్ల విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ ఇంటర్ బోర్డ్ ప్రకటించిన ఫలితాల్లో పట్టణంలోని పీఆర్బీయం, మాస్ట్రో, శ్రీచైతన్య కళాశాల విద్యార్థులతో పాటూ మండలంలోని కల్లూర్ మాడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. శ్రీచైతన్య కళాశాల ప్రథమ సంవత్సర ఎంపీసీ, బీపీసీ, సీఈసీ విద్యార్థులు దేవాసి సంజీవ్ 463, అల్లెపు పవిత్ర 462, చెంద అక్షయ 461, శివరాత్రి సంధ్య 461, చెద సాత్విక 460 మార్కులు, ద్వితీయ సంవత్సర విద్యార్థులు రౌతు శ్రీజ 990, రాచర్ల వైష్ణవి 988, అల్లకొండ సుకన్య 977, జంగిలి శ్రీసాయిప్రియ 977, చంద్రపాల్క కారుణ్యకెలియా 970మార్కులు సాధించారు. మాస్ట్రో కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సర ఎంపీసీ, బీపీసీ, సీఈసీ విద్యార్థులు సిహెచ్. రక్షిత 922 మార్కులతో స్టేట్ మొదటి ర్యాంక్ సాధించగా వైష్ణవి 986, ప్రతిభ 980, దీప్తినందమ 983, ప్రథమ సంవత్సర విద్యార్థులు శ్రీనిధి 464, తస్లీం 425, ఇందు 481మార్కులు సాధించారు. పీఆర్బీయంకు చెందిన ఎంపీసీ, బీపీసీ, సీఈసీ ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఎక్కల్దేవి కీర్తన 985, గోనె శ్రీదేవి 980, తోట లాస్య 953, ప్రథమ సంవత్సర ఫలితాల్లో గాజుల నిఖిత 462, అతీన 985, సాఫియానాజ్ 418 సాధించారు. కల్లూర్ మాడల్ స్కూల్‌కు చెందిన ద్వితీయ సంవత్సర విద్యార్థులు సుప్రజ 978, నిఖిల్ 970, సద్విక 963, ప్రథమ సంవత్సరంలో సిరివల్లి 461, హర్షిత్ 456, మాలిని 455, సౌమ్య 455, అక్షయ 452మార్కులు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఆయా కళాశాలల కరస్పాండెంట్స్, ప్రిన్సిపాల్స్ పోతని ప్రవీణ్‌కుమార్, ఆకుల రాజేష్, నలువాల శేఖర్‌రెడ్డి, కొప్పుల శ్వేతలు అభినందించారు.





కోరుట్ల వార్త

## రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఓటర్ జాబితా చేర్పులు, తొలగింపులు, సవరణల పున: పరిశీలనలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వినోద్‌కుమార్ మాట్లాడుతూ మే 2నుండి 9వరకు స్వీకరించిన క్లెమ్స్, గైకొనిన చర్యల ప్రతులను పరిశీలనార్థం అందజేశారు. ఓటర్ల జాబితాలు ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన చేర్పులు, తొలగింపులు, సవరణలు చేపట్టి తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో తహశీల్దార్ రాజేష్, పలు పార్టీల నేతలు అన్నం అనీల్, లక్ష్మీనారాయణ, తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, ఎనుగందుల శ్రీనివాస్, గజ్జెల్లి రాజగణేష్, ఎండి.రషీద్‌ఖాన్, ఎంఎ.రఫీ తదితరులు పాల్గొన్నారు.

# మృతిరాలి కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే

పాలకుర్తి, ప్రభాతవార్త.

పాము కాటుకు గురై చనిపోయిన బాకి జయ (38) అనే ఉపాధి హామీ కూలీ కుటుంబాన్ని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మంగళవారం సాయంత్రం వేంనూర్‌లో ఓదార్చారు. బాకి జయ ఉపాధి హామీ కూలీగా గ్రామంలో జీవనం సాగిస్తుంది. రోజువారీలాగేమంగళవారం ఉదయం ఉపాధి హామీ పనులకు వెళ్లడం జరిగింది. పనులు చేస్తుండగా, నాగుపాము కాటు వేయడం జరిగింది. వెంటనే తోటి ఉపాధి కూలీలు 108 ద్వారా కరీంనగర్‌కు తరలించారు. అయితే కరీంనగర్ చేరుకునే క్రమంలో బాకి జయ ప్రాణాలు కోల్పోయింది. బాకి జయ పాము కాటుకు గురై మృతి చెందడంతో వేంనూర్ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. తోటి ఉపాధి కూలీలతోపాటు ఆ గ్రామస్తులు జయ కుటుంబాన్ని ఓదార్చి విచారం వ్యక్తం చేశారు. సర్పంచ్ కోల లత కరీంనగర్‌కు వెళ్లి పోస్టు మార్టం పూర్తయ్యే వరకు అక్కడే ఉన్నారు. సమాచారం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వేంనూర్ గ్రామానికి చేరుకొని జయ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. దహన సంస్కారాలకు 5వేల రూపాయలను అందించారు. త్వరలోనే అధికారులతో మాట్లాడి జయ కుటుంబానికి పరిహారం అందేలా చూస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ లతతో పాటు వ్యాళ్ల రాంరెడ్డి ఉన్నారు. కాగా బాకి జయ మృతి పట్ల ఎంపిడిఓ లలిత, ఎంపీవో షబ్బీర్ పాషా, ఎపిఓ తమ విచారం వ్యక్తం చేశారు. వారు కూడా కరీంనగర్ ఆసుపత్రికి వెళ్లి పోస్టు మార్టం అయ్యేంత వరకు అక్కడే ఉన్నారు. మృతి రాలి భర్త శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు బసంతనగర్ ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.





## సామూహిక హన్మాన్ చాలీసా పారాయణం

చీకలవలపూర్, ప్రభాతవార్త



మండల కేంద్రంలో సామూహిక హన్మాన్ చాలీసా పారాయణం హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భజరంగ్‌దళ్, హనుమాన్ భక్త మండలి, గ్రామ సభ్యులు కూడలి వద్ద పెద్ద సంఖ్యలో సామూహిక హన్మాన్ చాలీసా పారాయణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి అయిలయ్య యాదవ్ అన్నారు. పెద్దపల్లిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం ఆయన వినతి పత్రాన్ని అందజేసి కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఉద్యమ కారుడు తమ తమ గ్రామాన అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, సంక్షేమ పథకాల్లో 20శాతం వాటా కేటాయించి, ప్రతి నెలా పెన్షన్ మంజూరు చేయాలని, తెలంగాణ ఉద్యమకారులను స్వతంత్ర సమరయోధులుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు వేల్పుల గట్టయ్య, నూనె రాజేశం, బత్తుల శంకర్, గుడిసె గట్టయ్య, కాలువల తిరుపతి, గోగుల రాజిరెడ్డి, మంతని విజయ్ కుమార్, కాలువల శంకర్, కాటారి సుధాకర్ రెడ్డి, జంగం కొమురయ్య యాదవ్, పెంచాల మల్లయ్య, బూరుగు శంకర్ గౌడ్, చింతకుంట వెంకట రెడ్డి, బహుత్ కిషోర్, గొర్ల రమేష్ , గుర్రం దేవేందర్, జాడి జంపయ్య, నాగుల క్రిష్ణ, బొంకూరి పోగం తదితరులున్నారు.

## సమస్యలపై మంత్రికి గౌడ సంఘం నేతల వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సోమవారం గోదావరిఖనిలో జరిగిన రామగుండం నవ నిర్మాణ సభ సందర్భంగా రాష్ట్ర మంత్రి కెటిఆర్‌కు తెలంగాణగౌడ సంఘం నాయకులు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. గీత కార్మిక కార్పొరేషన్‌కు బడ్జెట్ కేటాయించి, గీత కార్మికులను ఆర్థికంగా ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని, తాటి చెట్టు ఎక్కడానికి సురక్షితమైన యంత్రాలను అందించి, గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని, మోపెడ్లు అందించాలని ఈ వినతి ద్వారా కోరారు. వినతి అందించిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షుడు కోట రవి గౌడ్, కార్పొరేషన్ అధ్యక్షులు గడ్డం శ్యాంకుమార్ గౌడ్, అధికార ప్రతినిధి గున్నాల శ్రీధర్ గౌడ్, గీత పారిశ్రామిక సహకార సంఘం గ్రూప్ 1 అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్, గోపా అధ్యక్షులు మండె రమేష్ గౌడ్, గీత కార్మిక సంఘం నాయకుడు బాలసాని స్వామి గౌడ్ తదితరులున్నారు.

## మంత్రి పర్యటిస్తే అరెస్ట్ చేయడం అక్రమం

### - టీఎల్‌పి రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ సోమవారం రామగుండంకు వస్తే వివిధ రాజకీయ పార్టీలను అరెస్ట్ చేసి, నిర్బంధించడం అక్రమం అని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక మంత్రి ఒక ఏరియాకు రావాలంటే ఆ ప్రాంతంలో ఉన్న ప్రతిపక్ష పార్టీల ప్రజా సంఘాల నాయకులను అరెస్ట్ చేయాలా అని ప్రశ్నించారు. ఒక మంత్రిగా ఈ ప్రాంతానికి వస్తున్న సందర్భంగా రామగుండం నియోజక వర్గం సంబంధించి సమస్యలపై మీకు మెమోరాండం ఇవ్వాలనుకున్నామని, ఇష్టముంటే పర్మిషన్ ఇవ్వాలని, లేకుంటే లేదని, కానీ ఇలా నిర్బంధం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇది సరైంది కాదని అన్నారు. సమావేశంలో నాయకులు కొయ్యడ శివరాం, అల్లెపు తిరుపతి, గాజుల రమేష్, జి.అఖిల వర్మ, కుమారస్వామి తదితరులున్నారు.

## రామగుండం ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

మంత్రి కెటిఆర్‌చే రామగుండంకు వంద కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయిస్తామని రామగుండం నవ నిర్మాణ బహిరంగ సభ సందర్భంగా హామీ ఇప్పించినందుకు, నవ నిర్మాణ సభను విజయవంతం చేయించినందుకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను నాయకులు మంగళవారం కలిసి అభినందనలు తెలిపారు. గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను జిల్లా ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బొంకూరి మధు, బిఆర్ఎస్ రామగుండం నియోజక వర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కాంపెల్లి సతీష్, నాయకులు కొంకటి లక్ష్మణ్, మైస రాజేష్‌లు కలిసి పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు.



# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ బిఎస్ లత

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ల చేపట్టాలని, రైతులు కూడా అధైర్యం పడకుండా ఉండాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలంలో లక్ష్మీపూర్, తిమ్మాపూర్ సెర్ఫ్ కొనుగోలు కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ, రైతు నమోదు, నాణ్యత ప్రమాణాలు, పుస్తకాల



నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం త్వరితగతిన తూకం వేసి, కేటాయించిన మిల్లులకు ధాన్యం పంపాలని, పంపిన ధాన్యం వివరాలు కేంద్రంలో ఉన్న టాబ్‌లో సక్రమంగా నమోదు చేయాలని, పుస్తకాల నిర్వహణ సక్రమంగా ఉంచాలని, నమోదు చేయాలని అన్నారు. వాతావరణ పరిస్థితులు బాగా లేనందున ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వారితో తహశీల్దార్ నవీన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అంజయ్య, ఎపియం వి.గం గాధర్, సిసి రాజేంధర్, గంగారాం, వివోఏలు కమిటీ సభ్యులు రైతులు ఉన్నారు.

## జగిత్యాల వార్త

## ఆర్కే గ్రూప్ ఎన్ఎస్‌వి కళాశాల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ఆర్కే గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్ ఎన్ఎస్‌వి జూనియర్ కళాశాల విద్యార్థులను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పుష్పగుచ్ఛం అందజేసి అభినందించన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్ యాద రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ పల్లెర్ల నరేష్, జగిత్యాల ధరూర్ క్యాంపు కోదండ రామాలయం చైర్మన్ బ్రహ్మాండ భేరి నరేష్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మండ్లు

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గొల్లపల్లి మార్కెట్ యార్డులో ప్యాక్స్ గొల్లపల్లి ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోస్కుల జలేంధర్, మండల ఉపాధ్యాక్షులు ఆవుల సత్యం, చెందోళి ప్యాక్స్ చైర్మన్ మాధవరావు, మార్కెట్ వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి, స్థానిక సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్, మార్కెట్ డైరెక్టర్స్ చాడ రమణ, సతీష్‌గౌడ్, పోచయ్య, కాళ్ల రాజయ్య, ప్యాక్స్ డైరెక్టర్ ముస్కు నారాయణరెడ్డి, ప్యాక్స్ సిబ్బంది, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ ఫస్ట్‌ఇయర్‌లో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన ధర్మపురి విద్యార్థిని

*ధర్మపురి,ప్రభాతవార్త :*



ఇంటర్ పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల కాగా ధర్మపురికి చెందిన స్తంభంకాడి రిషిక ఎంపిసి మొదటి సంవత్సరంలో 467/470 సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచింది. రిషిక 10వ తరగతి వరకు ధర్మపురిలో విద్య నభ్యసించగా ఇంటర్ మొదటి సంవత్సరం కరీంనగర్‌లోని ఆల్ఫోర్స్ కళాశాలలో పూర్తిచేసింది. బాంబే ఐఐటీలో సీటు సాధించడమే తన లక్ష్యమని తెలిపింది. రిషిక తల్లి సంధ్య గృహిణిగా కాగా తండ్రి అశోక్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రిషికను స్థానికులు అభినందించారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు

### తెలిపిన కాంట్రాక్టు లెక్చరర్లు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను కలిసి తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసినందుకు జూనియర్, డిగ్రీ, తదిర ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లు ఆనందం వ్యక్తం చేస్తూ తమ ఉద్యోగాలను పర్మినెంటు అయి, ఉద్యోగాల్లో చేరిన సందర్భంగా సిఎం కెసిఆర్‌కి, కృషి చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌కు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందని, దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు తెలంగాణలో అమలు చేసున్నామని, ఉద్యోగులను కెసిఆర్ బిడ్డల్లా కాపాడుకుంటున్నారన్నారని అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ధర్నాలు వీడి విధుల్లో చేరాలని, 15వేల నుండి 29 వేలకు జీతాలు పెంచిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. ఉద్యోగులు ప్రభుత్వంకు అండగా ఉండాలని అన్నారు.

## హార్వెస్టర్ ఢీకొని గొర్ల కాపరి మృతి

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చందోళి గ్రామానికి చెందిన జక్కుల బుచ్చయ్య (60) గొర్రెలను మేపుకోవడానికి వెళుతుండగా అదే గ్రామానికి చెందిన బండారి శ్రీకాంత్ హార్వెస్టర్‌ను అతివేగంగా అజాగ్రత్తగా నడిపి వెనుకవున్నా బుచ్చయ్యను ఢీకొట్టగా బుచ్చయ్య మృతి చెందాడు. బుచ్చయ్య భార్య లచ్చవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై దత్తాద్రి తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*



సైబర్ నేరాల నియంత్రణపై గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ విద్యార్థులకు మంగళవారం పోలీసులు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని విద్యార్థులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదని అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బాబుతో పాటు పోలీసు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా సెర్ఫ్ ఎపిడి ఎస్.సుధీర్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల అర్బన్ మండలం, మోతె, రూరల్ మండలం వెల్దుర్తి సెర్ఫ్ కొనుగోలు కేంద్రాలను జిల్లా సెర్ఫ్ ఎపిడి ఎస్.సుధీర్ సందర్శించడం జరిగింది. కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియను, ఆన్లైన్‌లో నమోదు తదితర అంశాలను పరిశీలించి త్వరితగతిన కొనుగోళ్ల పూర్తి చేయాలని సిబ్బందికి, కమిటీ సభ్యులకు సూచించారు. వారితో సిసి. విద్యాసాగర్, విఓఏలు రజిత, జల, రైతులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఆల్ఫోర్స్ విద్యార్థుల ప్రభంజనం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*





ఇంటర్మీడియట్ ఫలితాల్లో జగిత్యాల ఆల్ఫోర్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో అన్ని విభాగాల్లో ఫలితాల్లో ఆల్ఫోర్స్ విద్యార్థులు ఉత్తమ మార్కుల సాధనలో ముందున్నారు. మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో యస్.రవి 466/470, కడారి రమ్య 466/470, సంగ రక్షణ 466/440, బైపిసి విభాగంలో సబూరా నసీం 433/440, సిఈసి విభాగంలో మదినా నసీర్, ఎంఈసి విభాగంలో సిగిరి ప్రగతి 482/500 మార్కులు సాధించారు. అలాగే సెకండ్ ఇయర్ ఫలితాల్లో ఎంపిసి విభాగంలో జి.వినిత 992/1000, టి.స్ఫూర్తి 990/1000, బైపిసి విభాగంలో ఆర్.వైష్ణవి 978/1000, సిఈసి విభాగంలో డి.మని వివేక్ 955/1000 సాధించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కుల సాధించిన ఆల్ఫోర్స్ విద్యార్థులను, తల్లిదండ్రులకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేంధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## పట్టపగలు సినీ ఫక్కీలో చోరీ

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

మండలంలోని నామాపూర్ గ్రామంలో పట్టపగలు సినీ ఫక్కీలో చోరీ జరిగింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం బాలవ్వ అనే వృద్ధురాలితో ఓ గుర్తుతెలియని మహిళ మాట మాట కలిపి నమ్మబలికి తన ఇంటి వరకు వచ్చి ఒంటి మీద ఉన్న బంగారు, వెండి నగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఆ సమయంలో తను స్పృహలో లేనని స్పృహలోకి వచ్చేసరికి తనను ఇంట్లోనే ఉంచి గడియవేసి వెళ్లిపోయిందని బాధితురాలు రోదిస్తూ తనకు పోలీసులు న్యాయం చేయాలని వేడుకొంది.

## సముద్రలింగాపూర్‌లో కంటి వెలుగు ప్రారంభం

*గంభీరావుపేట,ప్రభాతవార్త :*

గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచన మోత రాజిరెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి విశ్వేశ్వర్, సిహెచ్‌వో రమేష్, ఏఎన్ఎంలు రాణి, జ్యోతి, రాజేశ్వరి, ఆశావర్కర్లు, లావణ్య, స్వప్న, సుమలత, దేవలక్ష్మితో పాటు పలువురు పాల్గొన్నారు.




## గ్రామ పంచాయితీ కారోబార్, సిబ్బందిల నిరవధిక సమ్మెకు జువ్వాడి సంఘీభావం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ గ్రామ పంచాయితీ కారోబార్స్, సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు మంగళవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పల్లెలన్ని సుందరీకరణంగా ఉన్నాయంటే అది గ్రామ పంచాయితీ సిబ్బంది చేస్తున్న పని ద్వారానే అని గ్రామాల్లో ఉండే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటున్నారాంటే పల్లెల్లో ఉన్న చెత్తను తొలగించిన గ్రామ పంచాయితీ కార్మికుల గొప్పతనమని తెలిపారు. అలాంటి గ్రామ పంచాయితీ కార్మికులకు, కారోబార్స్‌కి జీతాలు కొన్ని నెలల నుండి ఇవ్వకుండా కెసిఆర్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని తెలిపారు. గ్రామ పంచాయితీ సిబ్బంది ఇంత కష్టం చేసినా కూడా వారికి గ్రామ పంచాయితీ నిధుల నుండి జీతాలు ఇవ్వడం సరికాదని వారికి కూడా తెలంగాణ ట్రెజరర్ నుండి జీతాలు ఇవ్వాలని తెలిపారు. బంగారు తెలంగాణాలో గ్రామ స్థాయి సిబ్బందికి కూడా జీతాలు ఇవ్వలేని దుస్థితిలో ఉన్న కెసిఆర్ పక్క రాష్ట్రాల్లో మాత్రం నిధులు చాలా ఖర్చు చేస్తున్నారాని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి ఖచ్చితంగా వస్తుందని అప్పుడు తెలంగాణ గ్రామ పంచాయితీ సిబ్బంది డిమాండ్స్ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పుంఢ్ర శ్రీనివాస్‌రెడ్డి, మల్లాపూర్ ఎంపిటిసి-2 మరిపెల్లి సత్తమ్మ మల్లయ్య, సుంకెటి నారాయణరెడ్డి, కోటగిరి అనంద్‌గౌడ్, ఎర్ర భూమయ్య, పుంఢ్ర లక్ష్మారెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మారుతి, వెంపేట ఉపసర్పంచ్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## తాటిపల్లి గురుకుల విద్యార్థి విష్ణుప్రియకు 980 మార్కులు

జగిత్యాల,ప్రభాతవార్త :



గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థికి ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో విష్ణుప్రియ రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించి తాటిపల్లి గురుకులానికే పేరు తెచ్చింది. మంగళవారం ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం అర్పపల్లికి చెందిన పాలడుగు విష్ణుప్రియ ఇంటర్ ఫలితాల్లో మల్యాల మండలం తాటిపల్లి గురుకులంలో బైపిసి చదివి 986 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించింది. రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించడం పట్ల విష్ణుప్రియ పేరెంట్స్ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీలత గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

## బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల అర్బన్ మండల మోతె గ్రామ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. బోనాల సందర్భంగా మోతె గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మోతె గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# హామీ నెరవేర్చలేదని ఎంపి ఆర్వింద్ దిష్టిబొమ్మ దహనం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావుపై తప్పుడు వాఖ్యలు చేస్తూ బాండ్ పేపర్‌కు సోమవారం పిండ ప్రదానం చేయడాన్ని ఖండిస్తూ ఎంపి ధర్మపురి అర్వింద్ పసుపు బోర్డు తెప్పిస్తానని హామీ ఇచ్చి నెరవేర్చకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తూ మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు గ్రామస్థులు, రైతులతో కలిసి మంగళవారం ఎంపి అర్వింద్ దిష్టిబొమ్మను దహనం చేసి పిండ ప్రదానం చేశారు. ఈ మేరకు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎంపి అర్వింద్ తాను చేసిన తప్పుడు హామీకి నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే రైతులకు క్షమాపణలు చెబుతూ తన ఎంపి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీ ఎన్నికల సమయంలో పోటీ చేసి గెలుపొందిన సర ్పంచ్ రాజగంగు తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ఎమ్మెల్యేపై తప్పుడు వాఖ్యలు చేయడం సిగ్గుచేటని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ్రికర్ల గ్రామస్థులు, రైతులు, ఎంపిపి మారు సాయిరెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం రాజరెడ్డి, బిసిసెల్ మండలాధ్యక్షుడు మెండె రమేష్, కో ఆప్షన్ సభ్యుడు మారుతిరెడ్డి, కోనరావుపేట బిఆర్ఎస్ నాయకులు కోరెపు మురళి, గ్రామశాఖ అధ్యక్షుడు బద్దం రత్నాకర్‌రెడ్డి, గడ్డం నర్సయ్య, పుల్ల సత్యనారాయణగౌడ్, బల్లం మారుతి, యువకులు జెలి అంజి, బైర హరీష్, బద్దం రాజరెడ్డి, బద్దం పెద్దరెడ్డి, బద్దం రమేష్, ఆశోక్, అంజయ్య, సాయిరెడ్డి, దేవదాస్, లింబయ్య, తదితరులు పాల్గొన్నారు.

### బాండ్ పేపర్‌కు పిండ ప్రదానం విషయంలో ఎలాంటి సంబంధం లేదు : కొనరావుపేట వార్డు సభ్యుల పాలకవర్గం

కొండ్రికర్ల గ్రామంలో ఎమ్మెల్యే రాసిచ్చిన బాండ్ పేపర్‌కు సోమవారం పిండ ప్రదానం చేసిన విషయంలో కొనరావుపేట గ్రామ పంచాయితీ పాలకవర్గం పాల్గొన్నారాని వచ్చిన విషయం తప్పుడు ప్రచారం అని ఇట్టి విషయంతో కొనరావుపేట గ్రామ పంచాయితీ పాలకవర్గంకు ఎలాంటి సంబంధం లేదని వార్డు సభ్యులు జక్కని పరందాములు, వెల్పుల రాజు, గడ్డం గంగు, గడ్డం అనసూర , జక్కుల గణేష్‌లు తెలిపారు.

## వికలాంగుడైన బాలుడికి వీల్‌చైర్ అందజేసిన ఆత్మీయ మిత్ర బృందం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో విలకలాంగుడైన బాలుడికి వీల్‌చైర్ అవసరం ఉందని తెలిపిన వెంటనే ఆత్మీయ మిత్రబృందం సభ్యులు ముందుకు వచ్చి వీల్ చైర్‌ను కొనుగోలు చేసి వికలాంగుడైన బాలుడికి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మిత్ర బృందంకు కృతజ్ఞతలు తెలుపగా పలువురు గ్రామస్థులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ మిత్రబృందం సభ్యులు పిట్టల వంశీ, గంప నవీన్, నేమూరి శ్రీధర్, నరేంధర్, బొడ్ల రాజేంధర్, కోటి ఆరుణ్, గంప వెంకటేష్, జక్కుల మహేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## గోధూర్ గ్రామ ప్రభుత్వ భూముల హద్దుల కొలత

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామంలో స్మశానాలు, ప్రభుత్వ భూములకు సంబంధించిన సర్వే నెంబర్ 71,202,286లను సర్వే చేసి హద్దులు తెలపాలని ప్రజావాణిలో తహసీల్దార్‌కి గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో విన్నవించుకోగా మంగళవారం ప్రభుత్వ సర్వేయర్‌లు హద్దులు కొలిచి నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటి చైర్మెన్ బూరం సంజీవ్, ఉపాధ్యక్షుడు సంగ శ్రీనివాస్, సభ్యులు బండి ఆనంద్, అల్లెపు నవీన్, నల్ల రాజశేఖర్, మ్యాన సత్యం, జెల్ల లస్మయ్య, వంగ మహేష్, ఆర్మూర్ నర్సయ్య, చెట్ల శ్రీనివాస్, వల్లకొండ నర్సయ్య, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి సిఎం కెసిఆర్ ఎంతో కృషి

### ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### ప్రభుత్వ ఆసుపత్రులు వినియోగించుకోవాలి

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పేదల అభ్యున్నతి కోసం సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ 38వ వార్డుకు చెందిన గట్ల రాజేష్‌కి సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.2 లక్షల విలువగల చెక్కును లబ్దిదారునికి ఇంటివద్దకి వెళ్లి స్వయంగా అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే. అనంతరం ఆయన మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 10 వేల మందికి పైగా సిఎం సహాయనిధి ద్వారా లబ్ధిపొందారని అన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో సిఎం సహాయనిధి ఆంధ్రకే పరిమితం అయ్యేవనీ, రాష్ట్రం ఏర్పాటు తర్వాత ముఖ్య మంత్రి నిరుపేదలకు సిఎం సహాయ నిధి అవకాశం కల్పిం చారని అన్నారు. సిఎం సహాయనిధి నిరుపేదల పాలిట వరం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కిడ్ని వ్యాధి గ్రస్తుల కోసం 103 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో 100 పడకల ఆసుపత్రి ఉంటే నేడు 330 పడకల ఆసుపత్రిగా మారిందన్నారు. గతంలో 30 మంది వైద్యులు ఉంటే నేడు 150 మంది వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారని నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. కంటి వెలుగు గొప్ప కార్యక్రమం అని దేశంలో చాలా మంది ముఖ్యమంత్రులు అభినందించారని ,అందత్వం లేని తెలంగాణ కెసిఆర్ లక్ష్యమని ఇప్పటి వరకు రూ.1.30 కోట్ల మందికి కంటి పరీక్షలు చేశారని ఇంతపెద్ద మొత్తంలో వైద్య పరీక్షలు ప్రపంచం లోనే తొలిసారి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ దాసరి లావణ్యప్రవీణ్, బొడ్లా జగదీష్, గట్ల రమేష్, గట్ల శ్రీనివాస్, రాపర్తి వినోద్, భూషణం, గణేష్, జానకి రాము, భూమయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో మహిళ మృతి

### పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే

సారంగాపూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన జోగిన పద్మ మంగళవారం పిడుగు పాటుతో మృతి చెందింది. స్థానికుల, ఎస్సై కథనం ప్రకారం పెంబట్ల గ్రామానికి చెందిన జోగిని గంగమల్లు, పద్మ దంపతులు వరికోయుటకు పొలం దగ్గరికి వెళ్లారు. వరికోత మిషన్ వరి కోస్తుండగా ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై వర్షం పడుతుండగా చెట్ల కిందికి వచ్చారు. ఒక్కసారిగా పిడుగు పడడటంతో భార్య పద్మ, భర్త గంగమల్లు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన వరికోత మిషన్ డ్రైవర్ 108కు ఫోన్‌చేయగా అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్యమధ్యలో భార్య పద్మ మరణించగా, భర్త గంగమల్లు చికిత్స పొందుతున్నాడు. కుమారుడు మధూకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మనోహర్ తెలిపారు. కాగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించి, పిడుగు పాటుతో గాయపడి చికిత్స పొందుతున్న భర్త గంగమల్లయ్యను ప్రైవేట్ ఆసుపత్రిలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలసుకున్నారు. ఆయన వెంట ప్యాక్స్ చైర్మన్ మల్లారెడ్డి, నాయకులు తెలు రాజు, అరవింద్, గంగారెడ్డి, రాజేశం, మల్లేష్ ఉన్నారు.

# గంభీరావుపేట మండలంలో 94 శాతం ఉత్తీర్ణత

**- నూటికి నూరు శాతంతో కొత్తపల్లి జిల్లా పరిషత్ ప్రభంజనం**

**- పది జీపీఏతో సుప్రియ మండలంలో మొదటిస్థానం**

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*

రాష్ట్రవ్యాప్తంగా బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో గంభీరావుపేట మండలంలో 94 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన 532 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందులో 507 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండల పరిధిలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూటికి నూరు శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించారు. కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థి సుప్రియ 10 జీపీఏతో మండలంలోనే మొదటిస్థానం సాధించారు. ఇదే పాఠశాలకు చెందిన షేక్ నస్మీన్ షేక్ సాదియా దొంతుల భానుతేజ 9.7 జీపీఏ సాధించారు. అదేవిధంగా 20 మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధా ్యయులు సుధాకర్ విద్యార్థులను అభినందించారు. దమ్మన్నపేట



ఆదర్శ మోడల్ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎన్.శ్రీనిత 9.8 జీపీఏ సాధించారు. నర్మాల సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 73 మంది విద్యార్థులకు 72 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అందులో జి.రుతిక, కె.అశ్విత, బి.సాయి చరణ్య, కె.టీనా, రుచిత, ఎస్.అశ్విత, విద్యార్థినులు 9.7 జీపీఏ సాధించారు. అత్యధిక జీపీఏ సాధించిన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# లబ్ధిదారుల ఇంటికే కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*



మండలంలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, రెవెన్యూ అధికారులతో కలిసి నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి తమ స్వహస్తాలతో చెక్కుతో పాటు చీరను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ జనగామ శరత్‌రావు మాట్లాడుతూ తొమ్మిది గ్రామాల్లో పదహారు చెక్కులను పంపిణీ చేశామని ఇందులో కల్యాణలక్ష్మి 14 చెక్కులు, షాదిముబారక్ 2 చెక్కులతో పాటు ఆడబిడ్డకు కానుకగా చీరను పంపిణీ చేసినట్లుగా తెలిపారు. చీకోడ్, గూడెం, మోర్రాయిపల్లె, ముస్తాబాద్, నామాపూర్, పోతుగల్, తెర్లుమద్ది, తుర్కపల్లి, గ్రామాల లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కేసీఆర్, కేటీఆర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని జీర్ణించుకోలేకనే కాంగ్రెస్ విమర్శలు

**- బిఆర్ఎస్ నాయకులు**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రామగుండంలో ఎమ్మెల్యే కోరుకంటి చేపడుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకనే కాంగ్రెస్ నాయకులు కళ్లు చూడలేని వారిగా విమర్శలు చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు తోడేటి శంకర్ గౌడ్, నారాయణ దాస్ మారుతి అన్నారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో ఈ ప్రాంతంలో అధికారంలో ఉన్న నాయకులు ఏమీ అభివృద్ధి చేయకపోగా, ఇప్పుడు శరవేగంగా అభివృద్ధి దూసుకుపోతుండటంతో కాంగ్రెస్, బిజెపి నాయకులకు ఓర్వలేకపోతున్నారని, రామగుండం ఇండస్ట్రీయల్, ఐటి పార్కు ఏర్పాటు ఖాయమని, మరో రెండు నెలల్లో తానే వచ్చి ప్రారంభిస్తానని మంత్రి కెటిఆర్ కూడా బహిరంగ సభ సందర్భంగా తెలిపారని అన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు ఈ ప్రాంతంలో చేసింది ఏమీలేదని, కేవలం ప్రజలను మభ్య పెట్టేందుకు ఇలాంటి విమర్శలు దిగుతున్నారని, ప్రజలు దీన్ని గమనిస్తున్నారని, తగిన బుద్ధి చెబుతారని అన్నారు. సమావేశంలో చల్లగురుగుల మొగిలి, గుంపుల ఓదెలు యాదవ్, నూతి తిరుపతి, మెతుకు దేవరాజ్, దాసరి ఎల్లయ్య, ఎం.ఎ.హమీద్ తదితరులున్నారు.

## శ్రీకృష్ణుని రూపంలో ఎన్టీఆర్ విగ్రహం పెడితే విగ్రహం ధ్వంసం చేస్తాం

**- యాదవ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు బండి దేవేందర్ యాదవ్**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



ఖమ్మం జిల్లా కేంద్రంలో లకారం చెరువు వద్ద శ్రీకృష్ణుడి రూపంలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టడం అంటే యాదవుల మనోభావాలను దెబ్బ తీయటమేనని యాదవ చైతన్య వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్‌కు కృష్ణుడి రూపం పెట్టడం లాంటి వికృత చేష్టలో మాను కోకుంటే ఛలో ఖమ్మం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## పదిలో సత్తా చాటిన మోడల్ పాఠశాల విద్యార్థులు

*కోనరావుపేట,ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కోనరావుపేట మండలం మోడల్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.బుధవారం పరీక్షల ఫలితాల్లో పాఠశాలకు చెందిన పిట్టల సాయిఖీలా 9.8, జింక కావేరి 9.5 మార్కులు సాధించి ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ సాగర్ తెలిపారు. ఈ పదో తరగతి పరీక్షలకు 99 హాజరు కాగా, 89 మంది విద్యార్థులు ఉత్తీర్ణీలు అయ్యారు. ఈ పరీక్షల్లో 90 శాతం ఉత్తీర్ణ శాతం సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి, మోడల్ పాఠశాలను ప్రఖ్యాతి తీసుకవచ్చినందుకు విద్యార్థులను ప్రిన్సిపాల్ సాగర్‌తో పాటు ఆధ్యాపకులు అభినందించారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

*ప్రభాతవార్త, ఇల్లందకుంట:*

బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో ఇల్లందకుంట మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని మొత్తం 9 ప్రభుత్వ పాఠశాలల నుండి 61 బాలురు, 89 బాలికలు మొత్తం 150 మంది పరీక్షకు హాజరు కాగా వీరిలో 53 మంది బాలురు, 81 మంది బాలికలు మొత్తం 134 మంది ఉత్తీర్ణత సాధించారని, మొత్తం ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత 89 శాతం రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ ఫలితాల ఆధారంగా వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసి మరిన్ని ఉత్తమ ఫలితాలకు కృషి చేస్తామన్నారు.

## చీఫ్ మినిష్టర్ కప్ 2023 క్రీడా పోటీల నిర్వహణ

*ప్రభాతవార్త, ఇల్లందకుంట:*

ఇల్లందకుంట మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి సరిగొమ్ముల పావని అధ్యక్షతన బుధవారం చీఫ్ మినిష్టర్ కప్ 2023 క్రీడా పోటీల నిర్వహణపై మండల స్థాయి క్రీడా నిర్వహణ కమిటి సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రన్నింగ్ 200మీ, 400మీ మరియు కోకో, వాలీబాల్, కబడ్డీ క్రీడలలో ఆసక్తి గల 15 నుండి 36 సంవత్సరాల మధ్య వయసు కలిగిన క్రీడాకారులు వారి వారి టీం పేర్లు, తమ వివరాలను ఎంపిడీవో కార్యాలయంలో ప్రత్యక్షంగా గాని లేదా రాజు (8008963349), అంజయ్య (9492448182) నెంబర్లకు ఫోన్ చేసి ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోపు తెలుప వలసినదిగా కోరుతున్నారు. క్రీడా పోటీలను ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ టి.మాధవి, ఇన్ చార్జ్ ఎంపిడీవో వెంకటేశ్వర్లు, ఎమ్ఈవో, ఎస్ఐ, పీఈటీలు పాల్గొన్నారు.




## వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

*కోనరావుపేట,ప్రభాతవార్త*



వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని మండల వీవోఏల సంఘం డిమాండ్ చేసింది. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలో వీవోఏలు నిరవధిక మెరుపు సమ్మె చెపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా చాలిచాలనీ జీతాలతో పబ్బం గడుపుతున్నామని, పలుమార్లు తమ న్యాయమైనా సమస్యలను పరిష్కారించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్ల తున్నామన్నారు. కనీస గౌరవ వేతనంగా రూ.26 వేలు పెంచాలని డిమాండ్ చేశారు. మహిళ సంఘాలను బలోపేతం చేయడంతో పాటు మహిళలను అన్ని రంగాల్లో ముందు ఉండేందుకు ముఖ్య పాత్ర పోషిస్తున్నా తాము మాత్రం అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నామన్నారు. తమకు రూ. 10 లక్ష సాధారణ బీమాతో పాటు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామ సంఘం గ్రేడింగ్‌కు సబంధం లేకుండా ప్రతి నెల వీవోఏల వ్యక్తి గత బ్యాంక్ ఖాతాలో జమా చేయాలన్నారు. తమ న్యాయమైనా డిమాండ్లను సానుకులంగా పరిష్కరించి, ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమ్మెల్లో అన్ని గ్రామాల వీవోఏలు పాల్గొన్నారు.

## డంపర్ టైర్లను వెంటనే మార్చండి

**- టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్**

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఓసిపి 3 డంపర్ టైర్లను వెంటనే మార్చాలని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. బుధవారం ఓసిపి 3ని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ సందర్శించి, కార్మికుల నుంచి సమస్యలను తెలుసుకున్నారు. ఓసిపి 3లోని డంపర్ల జెకె టైర్లు గత మూడు నెలల్లోనే 19 టైర్లు పేలిపోయాయని, దీని వల్ల కార్మికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, వెంటనే నాణ్యత లేని టైర్లను మార్చి వేరే నాణ్యమైన టైర్లను అమర్చేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కార్మికులు తమ సమస్యను ఐలి శ్రీనివాస్ దృష్టికి తీసుకుపోయారు. దీనిపై ఆయన స్పందించి, జిఎంతో మాట్లాడుతూ వెంటనే టైర్లను ఛేంజ్ చేయాలని, నాలుగు వేల గంటలు నడవాలని తీసుకు వచ్చిన టెర్లు రెండు వేల గంటలు దాటిన తరువాతనే పేలిపోవడం వలన కార్మికుల భద్రత ప్రమాదంలో పడిందని, నాణ్యమైన టైర్లు తీసుకొచ్చే వరకు 1500 గంటల లోపు మాత్రమే ఈ టైర్లు వాడి మార్చాలని కోరారు. ఓసిపి 3 గనిలో కొన్ని సమస్యల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందని, ఇప్పటికి అన్ని సెక్షన్లలో కూలర్లు కూడా ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని, వెంటనే కూలర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట టిబిజికెఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి కొంగర రవీందర్, బొద్దుల నర్సయ్య, మామిడి తిరుపతి, ఉపేందర్, నరేష్, సమ్మయ్య తదితరులున్నారు.

# బాధిత మహిళలకు ధైర్యాన్ని కల్పించాలి

**- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డి**



**కరీంనగర్, ప్రభాతవార్త :** వివిధ సమస్యలతో సఖీ కేంద్రానికి వచ్చే మహిళల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ మేమున్నామన్న ధైర్యాన్ని బాధిత మహిళలకు కల్పించాలని రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యులకు జిల్లా కలెక్టర్, పోలీసు కమీషనర్‌లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సఖీ వన్ స్టాఫ్ కేంద్రాన్ని సందర్శించిన కమిషన్ సభ్యులు కేంద్రంలోని ఇద్దరు బాధిత మహిళలతో వారు మాట్లాడారు. అనంతరం కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. 10 రకాల సేవలను ఒకే గొడుగు క్రిందకఉ తీసుకువచ్చిన సఖీ కేంద్రం వివిధ సమస్యలతో సానుకూలంగా వినీ సత్వర న్యాయం జరిగేలా సహకరించాలని సూచించారు. సమస్యలతో వచ్చే బాధిత మహిళలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ వారికి న్యాయం చేకూర్చాలన్నారు. గృహ హింస కేసులు దాదాపుగా వస్తున్నాయని, దానికి సంబంధించి బాధితులు కొరకు డిఎల్ఎస్ఏ ద్వారా అడ్వకేట్‌ను ఏర్పాటు చేయడం, నష్టపరిహారాన్ని అందించేలా చర్యలు వేగవంతం చేసేలా చూడడం జరుగుతుందని తెలియజేశారు. మహిళపై జరుగుతున్న అకృత్యాలపై అవగాహన కల్పించేలా పాఠశాలలు, కళాశాలలు, గ్రామస్థాయిలో సఖీ, ఎంఎస్కె షీ టీం బృందంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళా చట్టాలపై మహిళలతో పాటు పురుషులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామీణ స్థాయిలో నిర్వహించే అవగాహన కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలన్నారు. బాధితులు కోరుకుంటున్న విధంగా సహాయాన్ని అందించేలా చూడాలన్నారు సఖీ కేంద్రాల ద్వారా చర్యలు తీసుకుంటున్న వివరాలు, కేసుల క్లోజింగ్ వివరాలను కమీషనర్‌కు ఎప్పటికప్పుడు పంపించాలని ఆదేశించారు. నేరుగా వచ్చే ఫిర్యాదులపై మాత్రమే కాకుండా వివిధ వార్త పత్రికలు, ఛానల్‌ల ద్వారా వచ్చే ఘటనలపై కూడా స్పందించి బాధిత మహిళలకు న్యాయం చేకూర్చాలని తెలియజేశారు. అంతకు ముందు రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు జిల్లా మహిళా కారాగారంలోని 27 మంది మహిళా ఖైదీలను కలిసి వారి కేసుల వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు యోగాతో పాటుగా సఖీ ద్వారా లీగల్ కౌన్సిలింగ్ ఇప్పించాలని సూచించారు. ఖైదీలలో పిల్లలపై జైలు ప్రభావం పడకుండా వారిని రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్, సీపీ సబ్బా రాయుడు, శిక్షణ సంయుక్త కలెక్టర్ నవీన్ నికోలస్, ఆర్డీవో ఆనంద్‌కుమార్, మహిళా కమిషన్ సభ్యులు షాహిన్ అఫ్రోజ్, కుమ్ర ఈశ్వరి భాయి, కొమ్ము ఉమాదేవీ, గద్దల పద్మ, శుద్ధం లక్ష్మీ, కటారి రేవతి, మహిళా కమిషన్ డైరెక్టర్ శారద, మహిళా కమిషన్ కార్యదర్శి కృష్ణకుమారి, డీడబ్ల్యూవో సబితాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## వసంత్ వ్యాలీ పాఠశాల విద్యార్థులు విజయకేతనం



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** 10వ తరగతి ఫలితాలలో వసంత్ వ్యాలీ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాల నుండి జి.రుతిక్ తేజ్, కె.కల్కివర్ధన్, పి.మణిదీప్, పి.రిషిక 10 జీపీఏ సాధించారు. 35 మంది విద్యార్థులు 9 పైబడిన జిపిఏలను సాధించారు. దీటైన యాజమాన్య పర్యవేక్షణలో అంకిత భావంతో పని చేసే ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో ఇది సాధ్యం అయిందని పాఠశాల కరస్పాండెంట్ స్వరూప బుచ్చిరెడ్డి తెలిపారు.

## పది పరీక్షా ఫలితాలలో అచీవర్స్ విద్యార్థుల ప్రభంజనం




**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** స్థానిక కోతి రాంపూర్‌లోని ఆచీవర్స్వ యాక్టివ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు బుధవారం విడుదల చేసిన ఎస్ఎస్‌సి ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అత్యధిక జీపీఏలు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఇందులో అత్యధిక జీపీఏలు సాధించిన 100% ఉత్తీర్ణతో ముందు వరసలో నిలిచారు. దీనిలో సబ్జెక్టులవారిగా తెలుగులో పదిమంది, హిందీలో పదిమంది, ఇంగ్లీషులో 15 మంది, గణితంలో పదిమంది, సైన్స్ లో పదిమంది, సోషల్‌లో పదిమంది అత్యధికంగా సాధించి అగ్రగామిగా నిలిచారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో అత్యధిక జీపీఏలు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి సన్మానించి అభినందించడం జరిగింది. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పదవ తరగతి ఫలితాలలో భగవతి, ఆర్విన్‌ట్రీ విద్యార్థుల హవా




**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో భగవతి, ఆర్విన్‌ట్రీ పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించారు. పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు 10 జీపీఏ, నాలుగురు 9.8 జీపీఏ సాధించారని పాఠశాలల చైర్మన్ బి.రామారావు తెలిపారు. మొత్తం 72 మంది విద్యార్థులకు గాను 63 విద్యార్థులు ఏ గ్రేడుతో 100% ఫలితాలను సాధించారని తెలిపారు. 10/10 జీపీఏను ఇ.వైశాలి, జి.సారిక, కె.శశ్విత, పి.మానస, జి.నితీష, వి.కృషల్‌లు సాధించగా 9.8 జీపీఏను టి.విద్యాన్, సి.రేవన్‌రెడ్డి, జి.శ్రీవర్షిత, కె.రిష్వన్త్‌ను సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో రమణరావు విద్యార్థులను సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పట్టణంలోనే అత్యుత్తమ ఫలితాలను తమ విద్యార్థులు సాధించారని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్ బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పది పరీక్షా ఫలితాల్లో పారమిత విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి వార్షిక ఫలితాల్లో పారమిత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. 11 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించగా, 20 మంది విద్యార్థులు 9.8 జీపీఏలు, 38 శాతం విద్యార్థులు 9.5ఆపైన జీపీఏలు, 65% విద్యార్థులు 9 జిపిఏలు ఆపైన సాధించారు. ఫలితాలలో ముఖ్యంగా చెప్పుకోదగ్గ అంశం ఏమిటంటే 91% విద్యార్థులు 8 జీపీఏలు ఆపైన సాధించారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందించారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, రష్మిత ప్రసాద్, రాకేష్, వినోదరావ్, వియుఎం ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ఎస్ఓడి తిరుపతిరావు, ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాలకు ఉత్తమ సహకారాన్నందిచిన తల్లిదండ్రులకు చైర్మన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పదవ తరగతి ఫలితాలలో మరోమారు జాన్సన్ ప్రభంజనం

**- చరిత్రను తిరగరాసిన జాన్సన్ విద్యా కుసుమాలు**




**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** బుధవారం తెలంగాణ ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో జాన్సన్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రాస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాల కీర్తి ప్రతిష్టతలను నాలుదిశల వ్యాపింపజేసారని తెలియజేశారు. పదవ తరగతి ఫలితాలలో బి.రేష్మిత 10, ఎం.అనుశ్రీ 10, జీ.రిత్విక 9.8, ఎం.సాయిశ్రీ 9.8, టి.షారన్ రోడా 9.8, ఎం.నిఖిల్‌రెడ్డి 9.8, వి.సాయి శ్రీ హర్ష 9.8, కె.గాయత్రి 9.7, ముస్కాన్ యాదవ్ 9.7, ఎం.వరేణ్య 9.7, నవాజ్ అలీ 9.7, 30 విద్యార్థులకు పైగా 9.0 సాధించి తమకు తామే సాటి అని మరో సారి ఋజువు చేశారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా కరీంనగర్ జిల్లాలోనే అత్యధిక జీపీఏలు సాధించిన పాఠశాల కీర్తి ప్రతిష్టతలను నాలుగుదిశ వ్యాపింపజేశారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ వి.మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. పరిమితమైన విద్యార్థులతో అద్భుతమైన ఫలితాలు సాధించామని తెలియజేశారు. ఈ ఫలితాల సాధనలో మేము అనసరిస్తున్న పటిష్టమైన విద్యా ప్రణాళిక. నిష్టాతు8లైన అధ్యాపకుల అవిరాళమైన కృషీ దీనికి ప్రధాన కారణం. మార్పును స్వాగతిస్తేనే విజయం సిద్ధిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ మాట్లాడుతూ.. ఈ ఘన విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపి ఈ ఘన వియజం సాధించుటలో మాకు సహకరించిన తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, అధ్యాపాకేతర సిబ్బందికీ, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మా హృధయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ విజయోత్సంలో కరెస్పాండెంట్ వి.మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్స్ ఎం.వి.వరప్రసాద్, కె.రామ్‌రెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్‌రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో మానేరు విద్యార్థుల ప్రభంజనం



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలను బుధవారం మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. పదవ తరగతి ఫలితాల్లో కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ జీపీఏ గ్రేడ్‌ను సాధించి ప్రభంజనం సృష్టించినట్లు మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు సనా ఫర్హత్, సహస్ర, శిరీష, చరిస్మా, స్పూర్తి, స్నిగ్ధ, హన్సిక, అద్నాన్, దర్శిల్‌లు 10కి 10 జీపీఏ గ్రేడ్‌ను సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా 14 మంది విద్యార్థులు 9.8 జీపీఏ గ్రేడ్‌ను సాధించినట్లు తెలిపారు. 9.7 జీపీఏ గ్రేడ్ 7 గురు, 9.5 జీపీఏ 6 గరు విద్యార్థులు సాధించగా మొత్తం 9పై జీపీపీ గ్రేడ్‌ను 54 మంది విద్యార్థులు సాధించినట్లు పేరొక్కన్నారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అత్యుత్తమ జీపీపీ సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు మంచి జీపీపీ గ్రేడ్‌ను సాధించారన్నారు. మానేరు విద్యాసంస్థల విద్యార్థులందరూ ఉత్తీర్ణులై 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇటీవల దేశ వ్యాప్తంగా వెల్లడైన జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో సైతం మానేరు పూర్వ విద్యార్థులు దేశ వ్యాప్తంగా ర్యాంక్‌లను కైవసం చేసుకున్న తెలిపారు. కరీంనగర్‌లో గత 37 సంవత్సరాలుగా అత్యున్నతమైన ప్రమాణాలతో విద్యనందిస్తున్న ఏకైక విద్యాసంస్థ మానేరు అని అన్నారు. గత సంవత్సరంలో వెల్లడైన సెమ్స్ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు, ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్‌తో పాటు స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌ను సైతం కైవసం చేసుకొన్నట్లు గుర్తు చేశారు. విద్యార్థులను మానేరు విద్యాసంస్థల డైరెక్టర్లు కడారి సునీతారెడ్డి, కడారి కృష్ణారెడ్డి, కడారి శ్వేతరెడ్డిలతోపాటు ప్రిన్సిపాల్‌లు, వైస్ ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

# 10 ఫలితాలలో బ్లూబెల్స్ ప్రభంజనం

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని స్థానిక హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో బ్లూబెల్స్ పాఠశాల వరుసగా 8వ సంవత్సరం వందశాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించింది. మొత్తం 44 మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు డి.అనూష్న 10జీపీఏ, వి.అభిలాష్ 10జీపీఏ, ముగ్గురు విద్యార్థులు పి.అమిత 9.8జీపీఏ, ఎన్.విజయ్ 9.8 జీపీఏ, కె.అభిలేష్ 9.8 జీపీఏ, ఆరుగురు విద్యార్థులు సిహెచ్.అశ్వర్ 9.7, ఎమ్.నూతన్ 9.7, జి.శివసాయి 9.7, జి.విష్ణు దత్తాత్రేయ శర్మ 9.7, ఎల్.అఖిల 9.7, ఐ.వెంకట్ శర్మ 9.7 ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునిత మనోహర్‌రెడ్డి విద్యార్థులను అభినంధించి, శుభాకాంక్షలు తెలియజేశారు. 44 మంది విద్యార్థులకు గాను 28 మంది విద్యార్థులకు 9 జీపీఏపైగా వచ్చిందని, 100 శాతం ఉత్తీర్ణత సాధించడంపై ఆనందం వ్యక్తం చేశారు.



# హుజూరాబాద్ బిఆర్ఎస్‌లో అంతర్గత కుమ్ములాటలు

**- అధినేత ముందే.. ఇరువర్గాలు కుర్చీలు లేపి తన్నుకున్న వైనం**

**జమ్మికుంట, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధేశాల మేరకు హుజూరాబాద్ నియోజకవర్గంలోని పలువురు నేతలకు నామినేటేడ్ పదువులు అంటకట్టి కౌశిక్ రెడ్డికి హుజూరాబాద్ బిఆర్ఎస్ పార్టీ పగ్గాలు అందియడంతో కొత్త మురేపంలో ఉన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను, పార్టీ ప్రథమ, ద్వితీయ శ్రేణి నేతలను ఎకతాటిపై నడిపించడంలో విఫలమయ్యారని చెప్పవచ్చు. రెండు రోజుల క్రితం హుజూరాబాద్ నియోజకవర్గంలోని వీణవంక, జమ్మికుంట, ఇల్లందకుంట, హుజూరాబాద్, కమాలాపూర్ మండలాల పరిధిలో ముఖ్య కార్యకర్తల సమన్వయ సమావేశాలలో కమాలాపూర్, ఇల్లందకుంట, హుజూరాబాద్ సమావేశాల్లో ఒక్కసారిగా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతల అంతర్గత కుమ్ములాటలు అధినేత ముందటనే దూషణలు.. కుర్చీలు లాబట్టి ఒకరిపై ఒకరు విసిరేసుకోవడం, పెనుగులాడడంతో ఆ పార్టీ కార్యకలాపల బలం నాలుగు అడుగడుగులు ముందుకు.. ఆరడుగులు వెనుకకు సాగిపోతున్నదంటూ రాజకీయ విశ్లేషకులు బాహటంగా విమర్శిస్తున్నారు. వీణవంక మండలంలో ఉదయం ప్రారంభించిన సమన్వయ పార్టీ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీలోనే అక్కడ మూడు గ్రూపులు ఉన్నప్పటికి రెండు గ్రూపుల మధ్య సమన్వయం ఎంతమాత్రం పొసకలేదు. ఇల్లందకుంట మండలంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమన్వయ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ వర్గం ఒక గ్రూపు కాగా, ఇల్లందకుంట ఎంపిపి సరిగోమ్ముల పావని గ్రూపు వ్యతిరేక వర్గంగా ఒకరి అభిప్రాయాలను ఒకరు గౌరవించుకోకుండా ఇరువర్గాల మధ్య సమన్వయ లోపంతో దూషించు కోవడాల మధ్య సమావేశం ముందుకు సాగింది. జమ్మికుంట మండలంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నాలుగు గ్రూపులు ఉన్నప్పటికి సమన్వయ సమావేశానికి రెండు గ్రూపుల నాయకులు గైర్హాజరైయ్యారు. మిగితా వచ్చిన నేతలతో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి తూతూ మంత్రంగా సమావేశం ముగించారు. హుజురాబాద్ మండలం సమన్వయ కర్తల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గందె రాధిక వర్గం, వైస్ చైర్మన్ కొలిపాక శ్రీనివాస్ వర్గాల మధ్య సమావేశం రసభాసగానే కొనసాగింది. ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ సమావేశంలో ఏ వర్గాన్ని ఏమనకుండా నిమ్మకు నిరెత్తనట్లు వ్యవహరించారు. కమాలాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కర్తల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రెండు గ్రూపులుగా విడిపోయి అధిపత్యం కోసం ఒకరినొకరు అధినేత ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ముందే దూషణలు చేసుకుంటూ ఒక వర్గంపై మరొక వర్గం కుర్చీలు పైకెత్తి ఎమెల్సీ కౌశిక్ రెడ్డి సాక్షిగా విసురుకున్నారు. అప్పటికే కార్యకర్తల, నేతల ప్రవర్తనకు అసహనంతో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి పార్టీలో ఇబ్బంది ఉన్న వారు బయటకు వెళ్లిపోవాలని ఆగ్రహం వ్యక్తం చేసారు. బిఆర్ఎస్ పార్టీ నేతల్లో ఐకమత్యం లేకపోవడంతో మరో ఆరు మాసాల్లో రానున్న సాధారణ ఎన్నికల్లో ఏవిదంగా ప్రజల్లోకి వెళ్తుంది అంటూ పలువురు రాజకీయ విశ్లేషకులు ముక్కున వేలేసుకుంటున్నారు.



18మాసాల క్రితం జరిగిన హుజూరాబాద్ ఉప ఎన్నిక దక్షిణ భారతదేశంలోనే అత్యంత ఖరీదైన, అతిరథ మహారథ రాజకీయ నేతలు చొరవ తీసుకుని ఆరుమాసాల పాటు జమ్మికుంట మండల కేంద్రంలో మకాం వేసి నియోజకవర్గాన్ని కరెన్సీ నోట్లతో రెడ్ కార్పెట్ పరిసిన ఈ నియోజకవర్గ ప్రజలు ఎవరికి గెలుపు ప్రసాదించాలో వారికే ప్రసాదించారు. అయిన ఆ పార్టీ అధిష్టానంలో అనేక మార్పులు, ఆలోచనలతో ప్రణాళికలు, వ్యూహాలు తయారు చేసి ఆధేశిస్తున్న ఇక్కడ నియోజకవర్గంలో అమలు పర్చడంలో నేతలు వెనుకబడ్డారని చెప్పవచ్చు. అధికార నేతల తీరు మారకపోతే.. అలాంటి ఫలితాలు తిరిగి పునరావృత మవుతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికి పలువురు బిఆర్ఎస్ పార్టీలో ఉన్న నేతలు కొందరు కాంగ్రెస్ వైపు చూస్తుండగా, మరికొందరు ఈటల రాజేందర్ వర్గంతో టచ్‌లోనే ఉన్నారని బాహటంగా ప్రజలు అనుకుంటున్నారు. ఏదిఎమైనప్పటికి ముందుగా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, ఎమ్మెల్సీ, విప్ పాడి కౌశిక్ రెడ్డి అన్ని వర్గాల వారిని కలుపుకపోవడానికి ఆయనకు మార్పు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. మరికొందరు బిఆర్ఎస్ నేతలు ఆ పార్టీ పేరు అధికార పార్టీ నేతలుగా చలామణి అవుతూ, అన్ని విధాల లాభపడుతూ ఆ పార్టీకి చిల్లులు పొడిసే దురాలోచనలు మానుకొని నచ్చిన పార్టీలో, నచ్చిన నేతలతో, ప్రజల మనుషులుగా, ప్రజలు నమ్మె నేతలుగా మసలుకోవాలని ఈ నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

**- పంచాయతీ కార్యదర్శులపై ఇంత కఠిన నిర్ణయాలా..?**

**- మంత్రికి చదువు రాకపోయినా పంచాయతి రాజ్ కార్యదర్శి చదువుకోవాలే కదా**

**- కార్యదర్శుల విషయంలో నిబంధనలు ఉల్లంఘించిన ప్రభుత్వం**


**- కొట్లాడి తెచ్చుకున్న ర్త్రాషంలో పంచాయతీ కార్యదర్శులకు అన్యాయం**

**- పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**

**- కారోబార్, సపాయి కార్మికుల సమ్మెకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంఘీభావం**

**జగిత్యాల,బ్యూరోప్రభాతవార్త :** పంచాయతీ కార్యదర్శుల విషయంలో ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని,జిల్లా స్థాయి క్యాడర్ పోస్టలని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొని,మళ్లీ క్యాడర్ నిర్ణయించలేదని రాష్ట్ర ప్రభుత్వం సాకు చెప్పడం విడ్డూరంగా ఉందని,పంచాయతీ రాజ్ శాఖ మంత్రికి చదువు వస్తదా,రాదా తెలువదని కానీ రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శికి చదువు రావాలే కదా..అని మాజీ మంత్రి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మండిపడ్డారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఉత్తర్వులను ఎమ్మెల్సీ చదివి వినిపించారు.రాజ్యాంగ నిబంధనల అనుగుణంగా నియామకం పొందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను మూడేళ్లలో రెగ్యులరైజ్ చేయాల్సి ఉన్నా నాలుగేళ్లు గడిచినా అలా చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘించి బెదిరింపులకు గురిచేస్తుందని జీవన్‌రెడ్డి ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన హక్కుల సాధనలో తోడుగా నిలుస్తామని జీవన్‌రెడ్డి భరోసా ఇచ్చారు.బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్లో పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వస్తే కాంట్రాక్ట్ వ్యవస్థ తొలగిస్తారని భావించినా నిరాశే ఎదురైందని చెబుతూ మెరిట్ ప్రాతిపదికన నియామకమైన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు తీవ్ర న్యాయం చేస్తోందన్నారు.కరోనా కష్ట కాలంలో ప్రజలకు అండగా ఉంటూ,పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టి,వ్యాధుల కట్టడికి పంచాయతీ కార్యదర్శులు కృషి చేశారని గుర్తు చేశారు.గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు హరితహారం,వైకుంఠదామాలు,పల్లెప్రగతి,క్రీడా మైదానాలు,ఇంకుడు గుంతలు,తాగునీరు అందిస్తూ,గ్రామాలను అభివృద్ధి చేయడంతో జాతీయ స్థానంలో రాష్ట్రానికి 79 అవార్డులు సాధించి పెట్టారని,అందుకు కార్యదర్శులను అభినందించాల్సింది పోయి ఉద్యోగాలను ఊడదీస్తామని బెదిరించడాన్ని జీవన్‌రెడ్డి తప్పుపట్టారు.ఎమ్మెల్యేలు జీతాలు పెంచుతారు కానీ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన సమస్యలు పరిష్కరించరా అని జీవన్‌రెడ్డి ప్రశ్నించారు.పనికి తగిన వేతనం ఎందుకు ఇవ్వడం లేదని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆత్మగౌరవం దెబ్బతిన్న చోట పుట్టిన ఉద్యమాన్ని ఆపడం ఎవరి తరం కాదని ఈ విషయం మరిచిపోవద్దని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ప్రజలకు తెగింపు ఉద్యమమే నేర్పిందన్నారు.ఆకలి వేసినప్పుడు,ఆత్మ గౌరవం దెబ్బతిన్నప్పుడు వెనకడుగు వేసేది లేదని,ప్రభుత్వం మాట తప్పి పంచాయతీ కార్యదర్శుల బతుకులు ఆగం చేస్తుందని ధ్వజమెత్తారు.ప్రభుత్వం గ్రామ స్థాయిలో పనిచేసే ఉద్యోగులపై కక్ష సాధింపు ఏమిటని,సమ్మె ఉద్యోగుల ప్రాథమిక హక్కుఅని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన కోరికలు తీర్చి,తప్పును సరిదిద్దుకోవాలని హితవు పలికారు.సమస్య పరిష్కారం అయ్యేవరకు మీకు అండగా ఉంటానని పంచాయతీ కార్యదర్శులకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి భరోసా ఇచ్చారు.అలాగే జగిత్యాల మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీలో పనిచేసే కారోబార్లు,సపాయి కార్మికులు చేపట్టిన నిరసనకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంఘీభావం తెలిపారు.సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,పిసిసి నేత బండ శంకర్,ఎంపిటిసి భూమారెడ్డి,జైనా ఎంపిటిసి కుంట సుధాకర్,కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుండా మధు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, చందన, రాజు, శిరీష, స్వప్న తదితరులు పాల్గొన్నారు





# తడిసిన ప్రతి గింజను... ప్రభుత్వమే కొనాలే

**నష్టపోయిన రైతులకు బేషారతుగా ఎకరాన 50వేల నష్టపరిహారం చెల్లించాలి**

**మావోయిస్టు కార్యదర్శి.. వెంకటేష్ డిమాండ్**

**జమ్మికుంట, ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టించి పండించిన రైతన్నల శ్రమ చేతికస్తున్న తరుణంలో ఆకాల వర్షాలు, గాలి దుమారాలతో వర్షాలు పడి తడిసిన వరి, మొక్కజోన్న మిర్చి పంటలను ప్రభుత్వమే బేషారతుగా ప్రతి గింజ కొనుగోలు చేయాలని జయశంకర్, మహబూబబాద్, వరంగల్, పెద్దపల్లి డివిజన్ మావోయిస్టు కార్యదర్శి కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ బుధవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేసారు.



ఉత్తర తెలంగాణ ప్రాంతంలో వర్షాలకు కొన్ని పంటలు సగానికి పైగా ద్వంసం కాగా, మరికొన్ని పంటలు పూర్తిగా నష్టపోయాయని, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇంకా ఒకపక్క వర్షాలు పడుతునే ఉండడంతో రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని వెంకటేష్ తన లేఖలో పేర్కొన్నారు.రాష్ట్రంలో పెట్టుబడిదారులకు అమ్ముడుపోయిన బిఆర్ఎస్ ప్రభుత్వం వారికి దోచిపెట్టడానికి విత్తనాల హాబ్ చేస్తానని ప్రకటించారు. దీనితో తెలంగాణ ప్రాంతంలో అనుమతులు లేని సీడ్ కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొని వచ్చి రైతులను నమ్మించి వారితో ఒప్పందాలు చేసుకుని అడ్డదారిలో వరి వేయిస్తున్నారని వెంకటేష్ ఆరోపించారు. సీడ్ కంపెనీలు ఇచ్చిన విత్తనాలు మొలకెత్తకపోవడం, పండిన పంటలను కొనుగోలు చేసి రైతులకు డబ్బులు ఇవ్వకుండా సీడ్ కంపెనీలు రైతాంగాన్ని మరింత మోసం చేస్తూనే ఉన్నాయని ఆయన అన్నారు. మరొపక్క వేసిన పంటలను కొనుగోలు చేస్తామని అనుమతులు లేని కంపెనీలను ప్రోత్సాహించడం, రైతులు పండించిన తర్వాత కొనుగోలు చేయకపోవడం, ఒకవేళ కొన్న వాటికి కుంటి సాకులు చెబుతూ, తాలు, తరుగు, పచ్చిగా ఉన్నాయనే నెపం పేరుతో ప్రభుత్వ అండదండలతో మధ్య దళారులైన రైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాకు 5కిలోల నుండి 10 కిలోల వరకు తరుగు తీసి కొనుగోళ్లు చేస్తున్నాయని వెంకటేష్ తన లేఖలో పేర్కొన్నారు. దానితో ఇటు సీడ్ కంపెనీలు ఇచ్చిన విత్తనాలతో ఒక పక్క రైతులు నష్టపోవడం, పండిన పంటను అమ్ముకున్న రైతులకు డబ్బులు ఎగ్గొట్టడం, కొనుగోలు చేసిన తరుగు పేరుతో 10కిలోల వరకు తీసివేయడంతో రైతులు పెట్టిన పెట్టుబడులు రాక, అప్పులపాలై రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని లేఖలో పేర్కొన్నారు. నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు 10వేలు ఇస్తామని, తడిసిన వరిని కొనుగోలు చేస్తామని చెప్పింది కానీ, ఆచారణలో ప్రభుత్వం అమలు చేయక రైతులు అప్పుల పాలై ఉండడం, ధాన్యాన్ని గోదాములలో దాచుకోలేని పరిస్థితిని మధ్య దళారులు కోతలు పెడుతూ కొనుగోలు చేస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మావోయిస్టు నేత వెంకటేష్ తన లేఖలో ఆగ్రహం వ్యక్తం చేసారు. తక్షణమే బిఆర్ఎస్ ప్రభుత్వం మధ్య దళారుల నుండి రైతులు మోసపోకుండా పూర్తి బాధ్యత వహించాలని వరి మొక్కజోన్నతో పాటు ఇతర పంటలను ఎలాంటిషరతులు, కోతలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు. ఆకాల వర్షాల వల్ల తడిసిన ప్రతి ఒక్క గింజను ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేయాలని, పూర్తిగా నష్టపోయిన రైతులందరికి ఎకరానికి 50వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు. పంటలు నష్టపోయిన పేద, మధ్య తరగతి రైతులు అప్పులను ప్రభుత్వం మాఫీ చేయాలని, కౌలు రైతులందరికి నష్టపరిహారం విర్తంపజేయాలని వెంకటేస్ తన లేఖలో పేర్కొన్నారు.

# సిపిఆర్‌పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**- సింగరేణి ఆర్జీ I జిఎం చింతల శ్రీనివాస్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సిపిఆర్‌పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ సూచించారు. జిఎం ఆదేశాలతో ఆర్జీ 1 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లపై సేఫ్టీ జిఎం ఆధ్వర్యంలో సిపిఆర్‌పై ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఓసిపి 5 ఉద్యోగులకు సిపిఆర్‌పై రెస్క్యూ సిబ్బంది అవగాహన కల్పించారు. గుండె పోటు వచ్చిన వారిని సిపిఆర్ ద్వారా వారికి పునఃజీవనం కల్పించటం జరుగుతుందని, ఇది తెలియక చాలా మంది గుండె పోటు ద్వారా మరణిస్తున్నారని అన్నారు. ప్రతీ ఒక్కరిలో, ప్రతి ఇంట్లో కూడా సిపిఆర్ ప్రథమ చికిత్సను నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ పొనగోటి శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ ఎస్.సదయ్య, అడిషనల్ మేనేజర్ జి.రాములు, సంక్షేమాధికారి ముహమ్మద్ ఫెరోజ్ తదితరులున్నారు.



# పది ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ విద్యార్థులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
బుధవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాలలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. జమ్మికుంట మండలం నుండి మొత్తం 13 ప్రభుత్వ పాఠశాలల నుండి 169 బాలురు, 181 బాలికలు 293 మంది పరీక్షకు హాజరుకాగా వీరిలో 145 మంది బాలురు, 172 మంది బాలికలు మొత్తం మంది పాసైనార్రు. ఉత్తీర్ణత శాతం బాలురు 86 శాతం బాలికలు 93 శాతం మొత్తం ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత శాతం 93 గా రావడం జరిగింది. ఈ క్రమంలో జమ్మికుంట మండలంలోని మైనార్టీ ఉన్నత పాఠశాలకు చెందిన డి. పూజకు 10/10 గ్రేడ్ సంపాదించారు. అదే విధంగా మండలంలోని 15 ప్రైవేటు పాఠశాలల్లో 371 మంది బాలురు, 225 మంది బాలికలు పరీక్షకు 596 హాజరుకాగా 365 మంది బాలురు, 222 మంది బాలికలు మొత్తం 587 ఉత్తీర్ణులైన్నారు. బాలురు శాతం 98, బాలికల శాతం 99 శాతం మొత్తం 98 గా రావడం జరిగింది. ప్రైవేటు పాఠశాలలో మొత్తం 28 మంది 10/10 జీపిఏలు సాధించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఈ సంవత్సరం 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులను, విద్యార్థిని, విద్యార్థులను, ప్రధానో పాధ్యా యులు, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ యొక్క ఫలితాల ఆధారంగా వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలను మరింత బలోపేతం చేసి మరిన్ని ఉత్తమ ఫలితాలకు కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.



## కవలలు టాప్ టెన్‌లో ఉత్తీర్ణత



**శంకరపట్నం, ప్రభాత వార్త:**
రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని 91 శాతం విద్యార్థిని, విద్యార్థులు పాస్ అయినట్లు మండల విద్యాశాఖ అధికారి కేతిరి వెంకట నరసింహా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ..... శంకరపట్నం మండలంలోని తాడికల్, కేశవపట్నం, మొలంగూర్ వివిధ గ్రామాల జిల్లా పరిషత్ పాఠశాల మోడల్ స్కూల్ కస్తూర్బా గల పాఠశాలలో 2023 విద్యా సంవత్సరం విద్యను అభ్యసించిన ఎస్ఎస్‌సి విద్యార్థులు 275 పరీక్షలు రాయగా 250 మంది పాస్ కాగా, మండల కేంద్రంలోని ఆర్చిడ్ 40 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 40 మంది పాస్, కృష్ణవేణి టాలెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు నలుగురు పరీక్షలు రాయగా నలుగురు పాస్ కాగా మొత్తం 319 మంది విద్యార్థులు ఎస్ఎస్‌సి పరీక్షలు రాయగా 294 మంది విద్యార్థులు పాసైనట్లు తెలిపారు. కేశవపట్నం గ్రామానికి చెందిన మోడల్ స్కూల్‌లో విద్యను అభ్యసించే ప్రజ్ఞని, శాలిని అనే కవల పిల్లలు 10/10 సాధించినట్లు వెల్లడించారు. కవల పిల్లలను జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి ఉమ్మెంతల సరోజన, మండల విద్యాధికారి కేత్రి వెంకట నరసింహా రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ చిట్టా జ్యోతి, ఉపాధ్యాయులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో టెంట్ హౌస్ కార్మికుడు మృతి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
మండల కేంద్రంలో రాజీవ్ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని మల్లాపూర్ కు చెందిన పాశం సురేష్ మృతి చెందాడు. ఎల్ఎండీ ఎస్ఐ ప్రమోద్ రెడ్డి కథనం ప్రకారం.... మల్లాపూర్ గ్రామానికి చెందిన పాశం సురేష్, తడిగొప్పుల ప్రశాంత్, దుంబాల చందు టెంట్ హౌస్‌లో కార్మికులుగా పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి 8 గంటలకు పని నిమిత్తం ట్రాలీలో కరీంనగర్ వెళ్లారు. రాత్రి 11.50 గంటలకు మల్లాపూర్ కు వస్తుండగా తిమ్మాపూర్ లోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా కరీంనగర్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఆటో ట్రాలీని వెనుక నుండి ఢీకొట్టింది. ఈ ఘటనలో ట్రాలీలో డ్రైవర్ పక్కన కూర్చున్న సురేష్ రోడ్డుపై పడ్డాడు. అతడి కాళ్ళపై నుంచి గుర్తు తెలియని వాహనం వెళ్ళింది. దీంతో అతడి తలకు, కాళ్ళకు తీవ్ర గాయాలయ్యాయి. పాశం శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు సిసి కెమెరా ఫుటేజీలు పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

## టిడిపి రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ కో ఆర్డినేటర్‌గా పెద్దపల్లి సత్యనారాయణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**
టిడిపి రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ కో ఆర్డినేటర్‌గా పెద్దపల్లి సత్యనారాయణ నియమితులయ్యారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ కో ఆర్డినేటర్‌గా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తనను నియమించారని పెద్దపల్లి సత్యనారాయణ తెలిపారు. తనకు ఈ పదవి అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు కాసానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బి.సంజయ్, అనుమ రాజమల్లు, ఆడేపు రాజేశం, చిటికెల రాజలింగు, సంగేపు రాజు, గుండబోయిన ఓదెలు, నగునూరి రాజయ్య తదితరులున్నారు.

## ఇంటర్, పది ఫలితాల్లో మైనార్టీ గురుకులం హవా



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
2023 ఇంటర్, పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో స్థానిక తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన మానకొండూరు మైనార్టీ బాలుర గురుకుల కళాశాల, పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో సీఈసీ విభాగంలో జి. రుత్విక్ కారుణ్య 470/500 సెకండ్ ఇయర్ ఫలితాల్లో సీఈసి విభాగంలో మొహమ్మద్ అశ్ఫాక్ 884/1000 మార్కులతో పాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. అలాగే బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో కె. అభిరాం 9.5, మోక్షిత్ 9.2, టి. అభిరాం 9.2 తో పాటు 97.3 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సహకరించిన విద్యార్థులకు తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్ శుభాకాంక్షలు తెలిపారు.

## రసమయి తొలిపొద్దు సుడిగాలి పర్యటన

**- ఉదయమే గ్రామాల్లో పర్యటన**

**- సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి హామీ**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
మండలంలోని 12 గ్రామాల్లో సాంస్కృతిక సారథి చైర్మన్ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ బుధవారం ఉదయం తొలిపొద్దు పర్యటన చేపట్టారు. ఆయా గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఉదయం 6.30 గంటలకు ఆల్గునూర్‌లో మొదలైన తొలిపొద్దు పర్యటన మహాత్మనగర్, తిమ్మాపూర్, రామకృష్ణ కాలనీ, ఇందిరానగర్, నుస్తులాపూర్, నల్లగొండ, పర్లపల్లి, మొగిలిపాలెం, మల్లాపూర్, మన్నెంపల్లి, పోరండ్ల గ్రామాల్లో ఉంది. ఆయా గ్రామాల ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ... సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను వివరించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. చాలా వరకు అక్కడికక్కడే పరిష్కరించారు. లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెంట ఆయా గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉన్నారు.



## 10వ తరగతి పరీక్షల్లో న్యూ మిలీనియం పాఠశాల ప్రభంజనం



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
బుధవారం ప్రకటించిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం పాఠశాల ప్రభంజనం సృష్టించింది. 40 మంది విద్యార్థులలో నలుగురు 10 జీపిఏ సాధించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించిన ఘనత న్యూ మిలీనియం స్కూల్ విద్యార్థులందరిని పాఠశాల చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి తెలిపారు. పాఠశాల విద్యార్థులకు, అధ్యాపక బృందానికి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.... పరీక్షల ఏవైనా ఫలితం న్యూ మిలీనియం స్కూల్ దే అని అన్నారు. వందల మందిలో కొంత మందికి పది జీపిఏ రావడం గొప్ప కాదని 40 మందిలో నలుగురు జీపిఏ సాధించడం గొప్ప విషయం అని, ఈ ఘనత మా అధ్యాపక బృందానికి చెందుతుందని, అలాగే కష్టపడి కాదు ఇష్టపడి చదివిన న్యూ మిలీనియం స్కూల్స్ విద్యార్థుల గొప్పతనం అని అన్నారు. అనంతరం 10 జీపిఏ సాధించిన ఏ. సౌమ్య, సిద్ధార్థ, వి. వికాస్, ఆర్. దీపక్ రెడ్డి 9.8 సాధించిన టి. రాహుల్, బి. సుష్మత్ లను న్యూ మిలీనియం స్కూల్ చైర్మన్ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ఘనంగా సన్మానించారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో ముందుకు వెళ్తూ ఎవరు ఊహించని రీతిలో అత్యధిక రిజల్ట్ సాధించడంలో న్యూ మిలీనియం స్కూల్ ముందంజలో ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ విశ్వనాథ రెడ్డి తెలిపారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్ పెళ్ళి రోజు వేడుకలు



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సెల్ మండల అధ్యక్షులు కోయడ మురళి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, నుస్తులాపూర్ సర్పంచ్ రావుల రమేష్ వరలక్ష్మి పెళ్ళి రోజు సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్.డి. తాజుద్దీన్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పింగిళి నరేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెట్టం రమేష్, మండల కోశాధికారి నార్ల అశోక్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి వంగల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నూనె రమేష్, పారునంది జలపతి, రోడ్డ రమేష్, కొమ్ము సంపత్, దప్పు తిరుపతి, మేకల సునీల్, ఎనగందుల నరేష్, నక్క ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ఎల్పీ సెక్రటరీ మాదాడి రమేష్ రెడ్డి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
మాసబ్ ట్యాంక్ లోని దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్‌లో తెలంగాణ గీత కార్మికుల సంక్షేమ ఆర్థిక సహకార కార్పొరేషన్ చైర్మన్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన పల్లె రవి కుమార్ ని బిఆర్ఎస్ఎల్పీ కార్యదర్శి మాదాడి రమేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# తండ్రి చారణ అయితే... కొడుకు భారణ

- తండ్రిని మించిన తనయుడు కెటిఆర్
- కెసిఆర్, కెటిఆర్‌లపై తీవ్ర విమర్శలు చేసిన బిజెపి నేత
- ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల, ఎమ్మెల్యే అక్రమ దందాలపై మాటెత్తని మంత్రి కెటిఆర్
- రాష్ట్ర ప్రభుత్వం టాక్స్‌లు మినహాయిస్తే రూ.700లకే గ్యాస్ సిలిండర్ లభిస్తుంది
- కాళేశ్వరం, ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌ల నుంచి రామగుండం చుక్కా నీరు ఇవ్వడం లేదు
- సింగరేణి కార్మికులు సిఎం కెసిఆర్ నిజస్వరూపం తెలుసుకున్నారు
- బిఆర్ఎస్ మాటలు నమ్మరు
- విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ అధినేతపై ధ్వజమెత్తిన సోమారపు సత్యనారాయణ



గోదావరిఖని, ప్రభాతవార్త.

తండ్రిని మించిన తనయుడు కావాలని సహజంగా అందరూ కోరుకుంటారు. తండ్రి చేసిన అభివృద్ధి కంటే యువనాయకునిగా మరింత ప్రగతి సాధిస్తారని ఎదురు చూస్తారు. కానీ కెసిఆర్ పుత్రుడు కెటిఆర్ తండ్రి కంటే అబద్ధాలు చెప్పడంలో కొడుకు మించిపోయాడని, వెనుకటికి తండ్రి చారణ అయితే... కొడుకు భారణ అన్న సామెతలా కెసిఆర్, కెటిఆర్‌ల తీరు కొనసాగుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకుడు సోమారపు సత్యనారాయణ ఎద్దేవ చేశారు. మంగళవారం నాడు గోదావరిఖని శివాజీనగర్‌లో గల బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన అనేక సమస్యలను ప్రస్తావిస్తూ టిఆర్ఎస్-బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ వైఫల్యాలను ఎత్తి చూపారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులు ఎదురు చూసిన, ఆశించిన ఎలాంటి ప్రగతిని కూడా సాధించలేకపోయారని, ఆయన నిజస్వరూపాన్ని ఎట్టకేలకు కార్మిక వర్గం తెలుసుకుందని సోమారపు అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఏర్పాటైన ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల పేరిట భారీ కుంభ కోణం సాగించిన ఎమ్మెల్యే అవినీతి, అక్రమ దందాలపై మాట్లాడుతాడు అనుకున్న మంత్రి కెటిఆర్ వాటి జోలికి కూడా పోకపోవడం ఈ ప్రాంత ప్రజలను విస్మయానికి గురి చేసిందని అన్నారు. పేద ప్రజలను మోసం చేస్తూ ఉద్యోగాల పేరుతో లక్షలాది రూపాయలు నిరుద్యోగ యువకుల నుంచి వసూలు చేసి, కోట్లాది రూపాయలు దండుకుంటున్న ఎమ్మెల్యే, ఆయన వర్గీయులను దండించాల్సిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, యువ నాయకుడు మంత్రి కెటిఆర్ చందర్ ఏదైనా చిన్న తప్పు చేస్తే కడుపులో దాచుకోవాలని వ్యాఖ్యానించడాన్ని ఆయన తప్పుబట్టారు. వందలాది మంది యువకుల నుంచి ఉద్యోగాల పేరుతో వారి జీవితాలను నాశనం చేసిన ఎమ్మెల్యేను కడుపులో దాచుకోమంటారా అని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో జరుగుతున్న అనేక ఇసుక, బూడిద, ఉద్యోగాల పేరు మీద జరుగుతున్న దందాలపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడే నాయకులను ప్రోత్సహించడం వల్ల కెటిఆర్ కూడా బురద అంటించుకున్నారని ఆయన అన్నారు. ఇక కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధాని మోడీని విమర్శించిన కెటిఆర్‌కు సోమారపు సత్యనారాయణ ధీటైన సమాధానం చెప్పారు. గ్యాస్ సిలిండర్ ధర 1200 రూపాయలంటున్న మాట వాస్తవమేనని, 1200 రూపాయల్లో 520 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వమే టాక్స్‌ల పేరు మీద దోచుకుంటుందని ఆయన తెలిపారు. గ్యాస్ సిలిండర్‌పై అదనపు పన్నులు రాష్ట్ర ప్రభుత్వ మినహాయిస్తే ఈ రోజు 700 రూపాయలకే గ్యాస్ సిలిండర్‌ను ప్రజలకు అందించవచ్చని ఆయన తెలిపారు. ఈ పద్ధతిలోనే కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 700 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ప్రజలకు అందిస్తుందని ఆయన తెలిపారు. పేదలపై నిజంగా బిఆర్ఎస్‌కు ప్రేమ ఉంటే ఎలాంటి సబ్సిడీలు ఇవ్వకుండా కనీసం అదనపు ట్యాక్స్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయానికి వస్తే అడ్డగోలుగా ప్రాజెక్ట్ డిజైన్‌ను పెంచి లక్షా 20వేల కోట్ల రూపాయలు నిర్మాణ వ్యయం పెంచి కోట్లాది రూపాయలు భారీగా అవినీతికి పాల్పడ్డారని ఆయన చెప్పారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల గజ్వేల్, హైదరాబాద్, సిద్దిపేట ప్రాంతాలకు నీరు పోతుంది కానీ, రామగుండం ప్రజలకు కనీసం తాగు, ఒక ఎకరానికి సాగు నీరు కూడా అందడం లేదని అన్నారు. కార్మికులు ఉద్యమంలో ముందు నిలిచి సకల జనుల సమ్మెను కొనసాగిస్తే ఈ రోజు వారికి కలుషితమైన గోదావరి నీటిని అందించిన ఘనత కెసిఆర్‌కు దక్కుతుందని ఆయన అన్నారు. సింగరేణి కార్మికులు కెసిఆర్ నిజస్వరూపాన్ని తెలుసుకున్నారని, బిఆర్ఎస్ పార్టీని నమ్మరని ఆయన చెప్పారు. నిజంగా సింగరేణి సంస్థకు ఆ నాలుగు బ్లాక్‌లు కావాలంటే ఇప్పటికైనా తీసుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కెటిఆర్ వాస్తవాన్ని గ్రహించాలని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు పిడుగు క్రిష్ణ, పి.మల్లికార్జున్, మున్సిపల్ కార్పొరేటర్ దుబాసి లలిత, నాయకులు అమరేందర్ రావు, రాచరకొండ కోటేశ్వర్లు, దుబాసి మల్లేష్, మంచికట్ల బిక్షపతి తదితరులున్నారు.




## క్రమశిక్షణతో విధులు నిర్వహించండి

రామగిరి - ప్రభాతవార్త



సింగరేణి సంస్థలో జూనియర్ అసిస్టెంట్ పాత్ర చాలాకీలకమని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ఏపిఏ జిఎం కె వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఎంవిటిసిలో ఏర్పాటు చేసిన ఇండక్షన్ ట్రేనింగ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో వివిధ క్యాడర్లలో విధులు నిర్వహిస్తున్నను ఇటీవల సంస్థనిర్వహించిన జూనియర్అసిస్టెంట్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన 14మందికి ఆర్జీ3 ఏపిఏ ఏరియాలోవివిధ గనుల్లో వారికి నియామకాలు చేశారు. నూతనంగా ఎన్నికైన జూనియర్ అసిస్టెంట్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మేనేజర్ ఎంవిటిసి హరిబాబు, డివైఎం రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

- అంబేద్కర్ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండ శ్రీనివాస్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పోటీ పరీక్షల కోసం ఉచితం కోచింగ్ నిర్వహించే ఉచిత ఫౌండేషన్ కోర్సులో ప్రవేశానికి నిర్వహించే పరీక్షకు ఈ నెల 14లోపు దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కరీంనగర్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల నిరుద్యోగ యువతకు 5 నెలల ఫౌండేషన్ కోర్సు ద్వారా స్టేట్ సర్వీస్ పరీక్షలు గ్రూప్ 1, 2, 3, 4తోపాటు కేంద్ర సర్వీస్ పరీక్షలైన ఆర్ఆర్‌బి, స్టాఫ్ సెలెక్షన్ కమిషన్, బ్యాంక్ పరీక్షలకు ఉపయోగపడే ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్‌లో 100 మందికి కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రామగుండం ప్రాంతానికి చెందిన ధనుంజయ్ అనునతడు ఏకంగా ఎనిమిది ఉద్యోగాలకు ప్రవేశ పరీక్ష రాసి ఉత్తీర్ణుడయ్యాడని ఆయన తెలిపారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే వారు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులు అయి ఉండాలని, గతంలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నాన్ రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించిన 2 లేదా 3 నెలల గ్రూప్స్ కోచింగ్, పోలీస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రిలిమినరీ, మెయిన్స్ ఫ్రీ కోచింగ్ తీసుకున్న వారందరూ అర్హులేనని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు చెంది 3లక్షల కుటుంబ వార్షిక ఆదాయం కలిగిన వారు నిబంధనల ప్రకారం వయస్సు, విద్య అర్హతలు కలిగి ఉండాలని వివరించారు. గతంలో కరీంనగర్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో 5 నెలల రెసిడెన్షియల్ కోచింగ్ తీసుకున్న వారు లేక, గతంలో హైదరాబాద్‌లో సివిల్ సర్వీస్ కోచింగ్ తీసుకున్న వారు, ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారు, ప్రస్తుతం ఏదైనా కోర్సు చదువుతున్న వారు అర్హులు కారని తెలిపారు. ఆన్‌లైన్‌లో అప్లై చేసేందుకు డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు. టిఎస్ఎస్‌టియుడివైసిఆర్‌సిఎల్.ఇన్ వెబ్‌సైట్‌లో సంప్రదించాలని , ఈ నెల 21న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు 9885218085 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు. సమావేశంలో స్టడీ సర్కిల్ మెనేజర్ చైతన్య, శిక్షన అభ్యర్థులు చంద్రశేఖర్, విజయ్, మహేందర్, విక్రం, వంశీ తదితరులున్నారు.

## మంథని ప్రభుత్వ ఆసుపత్రికి 5పడకల డయాలసిస్ సెంటర్ మంజూరు

- ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గ కేంద్రమైన మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో 5పడకల డయాలసిస్ కేంద్రం మంజూరైనట్లు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మంగళవారం తెలిపారు. మంథని నియోజకవర్గంలో కిడ్నీ ఫెయిలూర్ అయిన వారు డయాలసిస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఇక్కడ డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి, విధానపరిషత్తు కమీషనర్‌కు విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో మంథనికి 5పడకల డయాలసిస్ కేంద్రం మంజూరైనదని ఆయన తెలిపారు. మంథనిలో కిడ్నీ ఫెయిల్ అయిన భాదితులు రోజురోజుకు పెరిగి పోతున్నారని వీరికోసం మంథనిలో దయా లసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఏప్రిల్ 23న విధానపరిషత్తు కమీషనర్‌కు ప్రతిపాదనలు పంపించగా ప్రభుత్వం డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేసిందన్నారు. ఇక్కడ డయాలసిస్ సేవలు లేకపోవటంతో భాదితులు వరంగల్, కరీంనగర్, హైదరా బాద్ లాంటి నగరాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. దీనితో ఆర్థికంగా వారు ఇబ్బందులకు గురవుతున్నారని దీనితో చాలామంది రోగులు సకాలంలో చికిత్స చేయించుకోలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం మంథనిలో డయాలసిస్ కేంద్రాన్ని మంజూరుచేయటంతో కిడ్నీ ఫెయిలూర్ భాదితులకు ఇబ్బందులు తప్పాయన్నారు. ఇదిలా ఉండగా మంథని ప్రభుత్వ ఆసుపత్రికి 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేయటం పట్ల రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రికి, విదానపరిషత్తు కమీషనర్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మంథనిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు కృషిచేసి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు నియోజకవర్గంలోని కిడ్నీఫెయిలూర్ భాదితులు కృతజ్ఞతలు తెలిపారు.

## సోడా బండికి గొడుగు వితరణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

వాసవి వనిత క్వీన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని నిరుపేద యువకుడు సోడా బండితో జీవనం సాగిస్తున్నాడు. క్లబ్ ఆధ్వర్యంలో యువకుడికి గొడుగు ఉచితంగా అందజేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద క్లబ్ ఆధ్వర్యంలో ఎస్ఐ వినీత చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఒల్లాల అంజన్న కిరాణ షాప్ ముందు చలివేంద్రాన్ని ఎస్ఐ వినీత చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎల్లంకి రాజన్న, ఐతు సతీష్, బాదం వాణి, అల్లంకి లింగమూర్తి, అధ్యక్షురాలు యాంసాని రమాదేవి, ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వసుధ, కోశాధికారి జైశెట్టి సుమ, క్లబ్ సభ్యులు సుమతి, రమాదేవి, వెంకటలక్ష్మి, సరిత, మనోజ్ఞ, లత, మంజుల, ఒల్లాల అంజన్న, రాజు, పల్లా కిషన్, రాజేశం, నాగరాజు, నూక రామదాసు తదితరులున్నారు.



# పదవ తరగతి ఫలితాల్లో మూడపల్లి పాఠశాల విద్యార్థిని సత్తా

## - 10 జీపీఏ సాధించిన మండల టాపర్ వైష్ణవి



చందుర్తి, ప్రభాతవార్త : బుధవారం వెలుబడిన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో చందుర్తి మండలం మూడపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని సోమినేని వైష్ణవి 10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు. చందుర్తి మండలంలో పది జిల్లా పరిషత్ పాఠశాలలు, ఒక కస్తూర్బా పాఠశాలలో మొత్తం 290 మంది విద్యార్థులు పరీక్ష రాయగా ఇందులో 180 మంది విద్యార్థులు పాసయ్యారు. మూడపల్లి జిల్లా పరిషత్ పాఠశాల నుండి వైష్ణవి 10 జీపీఏ సాధించారు. అలాగే చందుర్తి జిల్లా పరిషత్ పాఠశాల నుండి రామ్ చరణ 9.7 జీపీఏ, గీతా మాధురి 9.7 జీపీఏ, అశ్విని 9.5 జీపీఏ, లింగంపల్లి పాఠశాల నుండి పల్లవి 9.7 జీపీఏ సాధించారు. వీరిని మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు అభినందించారు. 11 పాఠశాలలకు గాను చందుర్తి, జోగాపూర్, లింగంపేట, నర్సింగాపూర్ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. అతితక్కువగా బండపల్లి పాఠశాలలో 14 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇందులో కేవలం నలుగురు మాత్రమే పాసయ్యారు. మొత్తం మీద చందుర్తి మండలంలో 90 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే రుద్రంగి మండలంలో రుద్రంగి జిల్లా పరిషత్ పాఠశాలలో 65 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే మానాల ఇతర పాఠశాలను కలుపుకొని మొత్తం మండల వ్యాప్తంగా 78 శవాతం ఉత్తీర్ణత సాధించారు. ఉమ్మడి మండలంలో అత్యధిక మార్కులు సాధించిన మూడపల్లి పాఠశాల విద్యార్థిని వైష్ణవిని గ్రామ సర్పంచ్ చిలుక అంజిబాబు, ప్రధానోపాధ్యాయులు ప్రతాప నవీన్‌బాబులు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు.

## ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పాముల సత్తవ్వ, మల్లేశంల కొడుకు నాగరాజు(25) గత కొంతకాలంగా చిట్యాల ముత్తయ్య ఇంట్లో కిరాయికి ఉంటున్నారు. గత మూడు రోజుల క్రితం తల్లిదండ్రులు వేరే గ్రామానికి వెళ్ళగా ఒంటరిగా ఉన్న నాగరాజు గత మూడు రోజుల క్రితమే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. కిరాయికి ఉంటున్న ఇంట్లో నుండి దుర్వాసన రావడంతో చుట్టుపక్కల వారు గమనించగా ఇంట్లో నాగరాజు ఉరివేసుకొని కనిపించాడని స్థానికులు తెలిపారు. విషయం తెలియగానే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. ఈ సంఘటకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయాలి



గంభీరావుపేట, ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ తలపెట్టిన హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో ఏక్తా యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. హనుమాన్ జయంతి పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు పెద్ద ఎత్తున పాదయాత్ర జరగనున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో హిందువులు తరలివచ్చి ఏక్తాయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేవసాని కృష్ణ, గడ్డమీది ప్రసాద్‌రెడ్డి, కోటయ్యగారి రాజేందర్‌రెడ్డి, లక్మిపురం రాజుగౌడ్, పత్తిస్వామిరాజ్, లక్కిరెడ్డి రాజిరెడ్డి, నల్ల రాజ్ కుమార్, కోడె రమేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రెవెల్లిలో కంటి వెలుగు ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిధిలోని రెవెల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమం ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ కొత్తూరి లింగమ్మ కంటి వెలుగును ప్రారంభించింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ద చూపుతుందని అన్నారు. అందత్వ నివారణ కోసం ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి అద్దాలను అందజేయడం అభినందనియమని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొత్తకొండ కొమురయ్య, గ్రామ కార్యదర్శి రాజమల్లయ్య, వైద్య సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గోన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి చేయూత

### - పుస్తె మట్టెలు అందజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్



గంభీరావుపేట, ప్రభాతవార్త : గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కోడె లక్ష్మి-కృష్ణల కూతురు మహేశ్వరి వివాహం పురస్కరించుకొని బుధవారం రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్ తనవవంతు సాయం అందించారు. శుక్రవారం పెండ్లి జరగాల్సి ఉండగా పెళ్లి కూతురు కుటుంబానికి పుస్తె-మట్టెలు, గాజులు, పెండ్లి చీర అందజేశారు. అండగా నిలిచిన బీజేపీ నాయకులు లగిశెట్టి శ్రీనివాస్‌కు వధువు కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీనాయకులు దేవసాని కృష్ణ, లక్కిరెడ్డి రాజిరెడ్డి, నల్ల రాజ్‌కుమార్, కోడె రమేష్, శ్రీధర్‌రెడ్డి, గుండెల్లి వేణు, తడుక విజయ్, భాస్కర్, రామకృష్ణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తుల ఆహ్వానం

తంగళపల్లి, ప్రభాతవార్త : తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుపబడుతున్న టిటిడబ్ల్యుఆర్ డిగ్రీ కళాశాలలో పార్ట్ టైమ్ గెస్ట ఫ్యాకల్టీగా పనిచేయుటకు యూజీ స్థాయిలో ఆయా సబ్జెక్టులలో బోధించడానికి అర్హత అనుభవం ఉన్న ఫ్యాకల్టీ నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. సంబంధిత సబ్జెక్టులలో పీజీ సెట్, నెట్, పీహెచ్‌డి కలిగి కనీసం 2 సంవత్సరాల బోధన అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ నెల 16లోపు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### -సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు

మానకొండూర్, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు అన్నారు. బుధవారం మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సుడాచైర్మన్ జీవి రామకృష్ణారావు సందర్శించారు. వైద్యపరీక్షల అనంతరం ప్రభుత్వం ఉచితంగా అందజేసిన కంటి అద్దాలను వృధ్ధులకు జీవిఆర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రామంచ గోపాల్‌రెడ్డి, గ్రామసర్పంచ్ మల్లం దీపలక్ష్మణ్, ఉపసర్పంచ్ వ్యాట సంపత్‌రెడ్డి, మాజీ బీఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు వ్యాట కోమల, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి ఎరుకల శ్రీనివాస్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## చీటి ఉమేష్‌రావు సారథ్యంలో కాంగ్రెస్‌లోకి చేరికలు

### - జెండా ఎగురవేసిన... మళ్ళీ వస్తా మద్దికుంటల పాగా వేస్తా - ఉమేశ్‌రావు



ముస్తాబాద్, ప్రభాతవార్త : మండలంలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చీటి ఉమేష్‌రావు సారథ్యంలో రామలక్ష్మణపల్లె, మద్దికుంట గ్రామాల్లో సుమారు నలభై మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉమేశ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు, వరంగల్ రైతు డిక్లరేషన్, యువత డిక్లరేషన్ అమలు చేస్తామన్న హామీల మేరకు కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకంతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల పాలనపై విసుగు చెంది స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున ప్రజలు చేరుతున్నారని అన్నారు. రామలక్ష్మణపల్లెలో కాంగ్రెస్ పార్టీలో నూతనంగా చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మద్దికుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మడల ఉపాధ్యక్షుడు కదిరె సత్తయ్యగౌడ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీ జెండా ఎగురవేసిన తదుపరి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉమేశ్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని వారు చెప్పుకుంటున్న గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశానని రానున్న రోజుల్లో మద్దికుంటలో పాగా వేసి కాంగ్రెస్ పార్టీ సత్తా చూపిస్తామని అన్నారు.

## హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయండి



ముస్తాబాద్, ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆధ్వర్యంలో ఈ నెల 14న ఆదివారం రోజున సాయంత్రం నాలుగు గంటలకు కరీంనగర్ పట్టణంలో నిర్వహించే హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కోలా కృష్ణ, బీజేవైఎం మండల అధ్యక్షుడు కుడుకల జనార్దన్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వరి వెంకటేష్, పీఏసీఎస్ డైరెక్టర్ ఎల్ల గిరిధర్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కరెడ్ల రమమేష్‌రెడ్డి, మీస శంకర్, పప్పుల శ్రీకాంత్, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి దుబ్బాక చేయూత



తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని చిన్న లింగాపూర్ గ్రామంలో కీ.శవే. కాసర్ల బాలయ్య, అంజవ్వల కూతురు వివాహానికి తనవంతుగా 50 కేజీల బియ్యం స్థానిక ఎంపిటిసి బైరినేని రాము ద్వారా రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా వధువు కుటుంబ సభ్యులు దుబ్బాక రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ లావణ్య, గుర్రం రాజిరెడ్డి, దుబ్బాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో సిద్దార్థ విద్యార్థుల విజయకేతనం



కరీంనగర్ ప్రభాతవార్త:

రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన పదవ తరగతి వార్షిక ఫలితాలలో కరీంనగర్ నగరంలోని సిద్దార్థ ఉన్నత పాఠశాల విద్యార్థులు పది ఫలితాలలో విజయ కేతనం ఎగురవేశారని సిద్దార్థ విద్యా సంస్థల అకాడామిక్‌డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి తెలిపారు. నగరంలోని మంకమ్మతోట భగత్‌నగర్ లోని పాఠశాలల విద్యార్థులు 11 మంది 10 జిపిఏలను సాధించి విజయ దుందుబి మోగించి ప్రభంజనం సృష్టించారని తెలిపారు. 14 మంది విద్యార్థులు 9.8 జిపిఏ, 21 మంది విద్యార్థులు 9.7 జిపిఏ, 125 మంది విద్యార్థులు 9.0 జిపిఏ, సాధించారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం మొత్తం 238 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను పుష్పగుచ్ఛాలు అందజేసి పాఠశాల యాజమాన్యం, అకాడామిక్ డైరెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సంఖ్యలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబర్చారనిఅన్నారు. పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు అందించిన సహకారంతో విద్యార్థులు అత్యున్నత విద్యా ప్రమాణాలను కైవసం చేసుకున్నారని అన్నారు. కార్పోరేట్ వ్యవస్థలకు దీటుగా ప్రతియేటా అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నామని అన్నారు. విద్యారంగ వ్యవస్థలో 30 సంవత్సరాలకు పైగా సుదీర్ఘ అనుభవం ఉండి, విద్యా వ్యవస్థలను నిర్వహిస్తున్నమని అన్నారు. తమ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రభుత్వేతర సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ దేశ విదేశాలలో స్థిరపడి ఉన్నత స్థానాలలోఉన్నారని అన్నారు.

**- చొప్పదండిలో తమ బ్రాంచి ప్రారంభం**

చొప్పదండి పట్టణ ప్రజలకు సమీపంలో ఉన్న గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తమ సిద్దార్థ విద్యా సంస్థను చొప్పదండలో ఏర్పాటు చేస్తున్నట్లు సిద్దార్థ విద్యా సంస్థల డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి తెలిపారు. 2023 జూన్ నుండి ప్రారంభమయ్యే విద్య సంవత్సరంలో తమ పాఠశాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్‌కు దీటుగా విద్యను అందించి వారిలోని ప్రతిభను నలుదిశల చాటాలనే సంకల్పంతో చొప్పదండిలో పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చొప్పదండి పట్టణ విద్యార్థులతో పాటు సమీప గ్రామాలలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మార్కెట్‌యార్డులో రైతులకు అన్ని రకాల వసతులు ఏర్పాటు

**- మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి**



చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు అన్ని రకాల వసతులను ఏర్పాటు చేసినామని మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి అన్నారు. ఈ మేరకు మార్కెట్ యార్డులోని చైర్మెన్ చాంబర్‌లో నిర్వహించిన పాలక వర్గ సాదారణ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశానుసారం రైతులకు అందుబాటులో ఉండి తమ సేవలను పాలక వర్గం అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా 2023-24 ఆర్థిక సంవత్సరం ఆదాయం పెంచాలని దాన్యం కొనుగోల్లు వేగవంతం చేయాలని, మొక్కజొన్న రైతుకు 1962 రూపాయల మద్దతు ధర కల్పించాలని సభ్యులందరూ తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మెన్‌వెల్మ మల్లారెడ్డి, వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, సభ్యులు బైరగోని ఆనందం, దుబ్బాక మల్లేశం, దీటి మధు, ఏనుగు స్వామిరెడ్డి, వడ్లూరి భూమయ్య, ఉస్కేమల్ల మధు, చొక్కల్ల తిరుపతి, తాళ్లపల్లి రాజమల్లయ్య, మారం రాజు, తొడుపునూరి వెంకటేష్, నలుమాచు కాశీనాథం, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎన్. మల్లేశం, తదితరులు పాల్గోన్నారు.

## పది ఫలితాలలో ఎస్ఎస్వి ప్రభంజనం

**-రాష్ట్ర స్థాయిలో టాపర్‌గా నిలిచిన లక్ష్మీచిత్ర**



మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండల పరిధిలోని గంగిపల్లి గ్రామ శ్రీసరస్వతి విద్యాలయం (ఎస్ఎస్వి) 2022-23సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో బుధవారం పాఠశాలకు చెందిన బి.లక్ష్మీచిత్ర 10/10 జిపిఏ సాధించి రాష్ట్రస్థాయిలో టాపర్‌గా నిలిచి ప్రభంజనం సృషించింది. శ్రీసరస్వతి విద్యాలయంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలోని ఆదర్శంగా నిలిఇంది. 10జిపిఏ సాధించిన బి.లక్ష్మీచిత్రను పాఠశాల కరస్పాండెంట్ రంగు శ్రీనివాస్, ప్రధాన ఉపాధ్యాయులు నందగిరి రమేష్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రజలు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**



జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, స్థానిక కౌన్సిలర్ జుగురు సదానందం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా సిఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కంటి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాతకాల రమేష్, బొద్దుల అరుణ రవీందర్, దేషిని రాధ సదానందం, పొనగంటి మల్లయ్య, డాక్టర్ సన జవేరియా, సిహెచ్‌ఓ శంకర్ రెడ్డి, ఏఎన్ఎం వాణిశ్రీ, కవిత, ఆశా కార్యకర్తలు, సిఎల్ఆర్‌పి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**- ధర్మారం శివాలయంలో ఘనంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలు**

జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని ధర్మారం శివాలయంలో బుధవారం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బొంగోని వీరన్న, పైడిపల్లి చంద్రమోహన్, మల్లారెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో ఆదర్శ విజయ దుందుబి


చొప్పదండి ప్రభాతవార్త:



సమండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన పదవ తరగతి వార్షిక ఫలితాలలో విజయ దుందుబి మ్రోగించారని ప్రిన్సిపాల్ కోల రమేష్ తెలిపారు. ఈ మేరకు తోట కీర్తన 10 జిపిఏ. సి.హెచ్. సంజన 10 జిపిఏ, సి. మధుప్రియ 9.8 జిపిఏ, ఎ. ఆశ్విత 9.8 జిపిఏ, బి. వినయ్‌కుమార్ 9.8 జిపిఏలు సాధించారని తెలిపారు. 97% పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు అద్యపకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్‌వరప్రసాద్, ఉపాధ్యాయులు ఎం. కిరణ్‌కుమార్, వై. కొండయ్య, టి. శ్రీనివాస్, ఎ. దేవేందర్, తదితరులు పాల్గోన్నారు.

## ఎస్సెస్సిలో గంగాధర విద్యార్థుల ప్రభంజనం

గంగాధర ప్రభాతవార్త:



పదవ తరగతి ఫలితాలలో గంగాధర మండలం పాఠశాలలు సత్తా చాటాయి. బుధవారం విడుదల చేసిన ఫలితాలలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలు ముగ్గురు 10 జిపిఏ సాధించగా, గురుకులాల్లో ఒక్కొక్కరి చొప్పున 10 జిపిఏ సాధించారు. దానికి దిటుగా స్థానిక వివేకానంద మధరనగర్ ఎక్స్ రోడ్, సురభి కాన్వెంట్ పాఠశాలల నుండి 10/10 జిపిఏలు 4గురు చొప్పున సాధించారు. వివేకానంద హైస్కూల్‌లో వైశాలి, శ్రావ్య, శైని, చందన 10/10 జిపిఏ సాధించారు. సురభి కాన్వెంట్ పాఠశాల నుండి ఎం. శ్రీనయన, ఎస్. మహేశ్వరి, ఎండి సుభాన్, ఎండి అబ్దుల్ అజిల్‌లు 10/10 జిపిఏ సాధించారు. నరేంద్ర విద్యాలయం హైస్కూల్ లక్ష్మిదేవిపల్లి నుండి పి. విష్ణువర్దన్ 9.8 జిపిఏ సాధించి సత్తా చాటారు. సాయి విన్నర్ ఎడ్జ్ పాఠశాల 9 పాయింట్ కంటే అధిక జిపిఏ సాధించింది. కాగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు 17 ఉండగా, 9 పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్‌లు, పి. లక్ష్మారెడ్డి, అనంతరెడ్డి, చిప్ప వీరేశం, వీర నర్సయ్య, గంగాధర రాజేశం, గుజ్జుల గోపాల్‌రెడ్డి, టి. మల్లయ్యలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## గురుకులంలో 97.5% ఉత్తీర్ణత

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల కళాశాలలో 10వ తరగతి విద్యార్థులు అత్యున్నత ఫలితాలను సాధించారని ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి తెలిపారు. పాఠశాలలో 80 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 78 మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించారని తెలిపారు. 97.5 శాతం ఉత్తీర్ణతను సాధించారని తెలిపారు. 9.5 జిపిఏ ఇద్దరు విద్యార్థులు సాధించగా, 9 జిపిఏ పైన 18 మంది, 8 జిపిఏ పైన 39 మంది, 7 జిపిఏ పైన 20 మంది, 6 జిపిఏ పైన ఒకరు ఉత్తీర్ణతను పొందారని తెలిపారు. ఈ సందర్బంగా పెరెంట్స్ కమిటి సభ్యులు ప్రిన్సిపాల్‌ను, ఉపాధ్యాయ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడికి అందించాలి

మల్యాల, ప్రభాత వార్త:

భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడికి ఉచితంగా అందజేయాలని మల్యాల మండల ధర్మ సమాజ పార్టీ అధ్యక్షులు ఉపేందర్ మహారాజ్ కోరారు. ఈ మేరకు మల్యాల తహశీల్దార్ కి పార్టీ కార్యకర్తలతో కలిసి వినతి పత్రం అందజేశారు. భారత దేశాన్ని నడిపిస్తున్నది భారత రాజ్యాంగమేనని, అటువంటి విలువైన రాజ్యాంగ గ్రంథాన్ని పౌరులకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన భారత రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా అందజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, అజయ్, అనుదీప్, తిరుపతి, సాగర్, మహారాజు లు పాల్గొన్నారు.



## బీరప్ప కామరతి దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
జగిత్యాల పట్టణంలోని బీరప్ప దేవాలయంలో బుధవారం జరిగిన బీరప్ప కామరతి దేవి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్సీ కవితతో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పాల్గొని,బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీరయ్య పండుగ చాలా గొప్పగా జరుగుతున్నాయని,గతంలో బీరయ్య గుడికి రూ.5 లక్షలు మంజూరు చేశారని,ఇప్పుడు రూ.10 లక్షలు మంజూరు చేస్తామని,సంజయ్ కుమార్ గొల్ల,కురుమల పక్షపాతి అని అన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల మున్సిపల్ వారి సహకారంతో ఘనంగా జరపడం,రూ.5 లక్షల నిధులు కేటాయించి టెంట్లు,పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు.బీరయ్య దేవుని ఆశీస్సులు కెసిఆర్‌పై ఎల్లప్పుడూ ఉండాలని



కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,జగిత్యాల పట్టణ నాయకులు,కురుమ సంఘం సోదరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై వరి ధాన్యం పోసి వ్యక్తి మృతికి కారణమైన రైతుపై కేసు నమోదు

జమ్మికుంట, ప్రభాత వార్త:
రోడ్డుపై వరి ధాన్యం ఆరబోసి ఒక వ్యక్తి మృతికి కారణమైన రైతుపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ బర్పాటి రమేష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... దుబ్యాల గ్రామానికి చెందిన గుండెబోయిన సమ్మయ్య అనే వ్యక్తి ఈనెల 5న తన బంధువుల గ్రామమైన మడకకు వెళ్ళి తన స్వగ్రామంకు తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో నగరం చెరువు కట్ట మీద చిలుక సారయ్య అనే రైతు రోడ్డుపై నిర్లక్ష్యంగా వడ్ల కుప్ప కోసి, దాని చుట్టూ బండ రాళ్ళు పెట్టుట వల్ల ఆ బండలు మృతుడు సమ్మయ్య నడుపుతున్న మోటర్ సైకిల్ కు తగిలి కిందపడగా తలకు తీవ్ర గాయాలు కాగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈనెల 9న మృతి చెందాడు. చిలుక సారయ్య రోడ్డుపై నిర్లక్ష్యంగా వడ్ల కుప్ప పోసి దాని చుట్టూ బండలు పెట్టుట వల్ల ఆ బండలు



తాకి తన భర్త కింద పడి మృతి చెందాడని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుని భార్య మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు జమ్మికుంట సిఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# -తాళం వేసిన ఇంటిలో చోరీ

**-రూ.2.50 లక్షల నగదును ఎత్తుకెళ్లిన దొంగలు**

**-పోలీస్‌స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఘటన**

**-వరుస చోరీలు జరుగుతున్న దొంగలను పట్టుకోని పోలీసులు**

కోనరావుపేట,ప్రభాతవార్త
కోనరావుపేట పోలీస్‌స్టేషన్ కూత వేటు దూరంలో దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసి ఉన్న ఇంట్లో చోర బడి ఏకంగా రూ.2.50 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. గతంలో కూడా ఇదే ఇంట్లో చోరబడి చోరీ చేసినప్పటికి, ఇప్పటి వరకు పోలీసులు దొంగలను పట్టుకోలేదు. దైవ దర్శనం కోసం తీర్థయాత్రలు వెళ్లి వచ్చిన వారు ఇంటికి వేసిన తాళం పగుల గొట్టి, ఇంట్లో వస్తువులన్నీ చిందర వందరగా పడడంతో దొంగతనం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో క్లూసు టీంతో దర్యాప్తు చేస్తున్న సంఘటన కోనరావుపేట మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మామిడి లక్ష్మి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బీరువాలో ఉన్న రూ. 2.50 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. లక్ష్మి తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 8న దైవ దర్శనాలకు వెళ్లి, తిరిగి బుధవారం సాయంత్రం ఇంటికి వచ్చింది. ఇంటికి వేసిన తాళం పగుల గొట్టి, ఇంటిలోనికి



గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి, బీరువా తాళం పగులగొట్టి, అందులో దాచుకున్న నగదును చూసే సరికి లేకపోవడంతో లక్ష్మి బోరున విలపించింది.జరిగిన విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ రమాకాంత్ దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సంఘటన స్థలాన్ని చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ పరిశీలించారు. ఇప్పటికే గ్రామంలో నాలుగైదు చోరీలు జరిగినప్పటికి పోలీసులు దొంగలను పట్టుకోవడంలో విఫలమయ్యారనీ స్థానికులు ఆరోపించారు. మండల కేంద్రంలోనే వరుసు దొంగతనాలు జరుగుతున్నప్పటికి దొంగలను పట్టుకోవడంలో పోలీసులు విఫలం కావడంతో దొంగలు రెచ్చిపోతున్నారని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా తాళం వేసి ఉన్న ఇంట్లో చొరబడి భారీగా నగదును ఎత్తుకెళ్లారని స్థానికులు చర్చించుకుంటున్నారు. నామమాత్రంగా క్లూస్ టీం రావడం,వేలి ముద్రలు తీసుకోవడం తప్ప, దొంగలను పోలీసులు పట్టుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇప్పటికైనా పోలీసులు దొంగల బారి నుంచి మండల కేంద్రాన్ని కాపాడాలని కోరుతున్నారు.

## ఎస్ఎస్‌సి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన గాయత్రి విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.
ఎస్ఎస్‌సి ఫలితాల్లో పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. వేముల యజ్ఞ తేజ 9.8జిపిఏ, కూన రుత్విక్ 9.8 జిపిఏ, బద్దిపల్లి చైతన్య 9.5 జిపిఏ, బండి మణితేజ 9.3జిపిఏ, సుంకనపల్లి మనస్విని 9.2జిపిఏ సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్‌సి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్,




ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, స్రవంతి పాల్గొన్నారు.

## బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న నిజాంబాద్ ఎంపి ధర్మపురి అరవింద్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ కురుమ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బీరప్ప ఆలయ ఉత్సవ కార్యక్రమంలో ఎంపి ధర్మపురి అరవింద్ పాల్గొన్నారు.వారితో పాటు జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ,మాజీ జెడ్పి చైర్‌పర్సన్ తుల ఉమ,అసెంబ్లీ కన్వీనర్ మదన్‌మోహన్,జగిత్యాల రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి,పడాల తిరుపతి,పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్,బండారి మల్లేషం,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల హవా

వెల్గటూర్,ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం వెలువడించిన పదవ తరగతి ఫలితాల్లో ఉమ్మడి వెల్గటూర్ మండలం 86.61 శాతం ఫలితాలు నమోదైనట్లు వెల్గటూర్ మండల విద్యాధికారి బత్తుల భూమయ్య పేర్కొన్నారు.మండల వ్యాప్తంగా 493 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 427 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో తెలిపారు.ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులను ఎంఈవో పలువురు మండల ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా అభినందించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ వ్యక్తిగత సహాయకుడు నరేందర్ మనుమడు బారసాలకు మాజీ మంత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియూసి జిల్లా గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ మద్దె ఎల్లయ్యకు మాతృ వియోగం

ఓదెల, ప్రభాత వార్త:
ఓదెల మండల కేంద్రంలో సిపిఐ, ఏఐటియూసి జిల్లా గౌరవ అధ్యక్షులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి ఆర్ జీవన్ బ్రాంచ్ కార్యదర్శి మద్దె ఎల్లయ్య గౌడ్ మాతృమూర్తి అయిన తన తల్లి మద్దె లచ్చవ్వ ఇటీవల అనారోగ్యంతో హన్మకొండ ఆసుపత్రిలో అకాల మరణం చెందారు. లచ్చవ్వ మరణం పట్ల సిపిఐ, ఏఐటియూసి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు అశ్రునివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరి అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి నాయకులు తాళ్లపల్లి మల్లయ్య, శంకర్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్, ఓదెల మండల సిపిఐ కార్యదర్శి కోడం స్వామి, సిపిఐ, ఏఐటియూసి నాయకులు కనకరాజు, మద్దుల దినేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెకు బీజేపీ మద్ధతు

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయితీ కారోబార్లు, సిబ్బంది నిరవధిక సమ్మె చేపట్టారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ మానకొండూర్ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సమ్మెలో పాల్గొని మద్ధతు తెలిపారు. అనంతరం ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా మొండి వైఖరి సరైంది కాదని అన్నారు. గ్రామంచాయితీ కారోబార్లకు 21,500, గ్రామపంచాయితీ సిబ్బందికి 15,500రూపాయలు వెంటనే ప్రకటించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. భారతీయ జనతాపార్టీ గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్‌వర్మ, జిల్లాల కార్యవర్గ సభ్యులు రావుల శంకరాచారి, లక్ష్మణచారి, మండల ప్రధానకార్యదర్శులు



సొన్నకుల శ్రీనివాస్, వంగల ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు కత్తి ప్రభాకర్‌గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బాషబోయిన ప్రదీప్‌యాదవ్, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు అడప రవి, ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి ఆసరి రమేష్‌యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్, రుద్రోజు గణేష్, అనిల్, సంపత్ పాల్గొన్నారు.

# మానకొండూర్‌లో బిఎస్పి సంబరాలు

మానకొండూర్, ప్రభాతవార్త :

బహుజన సమాజ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించడం పట్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మానకొండూర్ అసెంబ్లీ ఇంచార్జ నిషాని రామచంద్రం ఆధ్వర్యంలో మానకొండూర్ కేంద్రంలో కార్యకర్తలతో కలిసి బాణాసంచా కాల్చి స్వీట్లు చెపట్టారు. అనంతరం నిషాని రామచంద్రం మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన బిఎస్‌పి భరోసా సభని విజయవంతం చేసిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. తెలంగాణలో బహుజన రాజ్యాధికార యాత్ర పేరు మీద తెలంగాణ అంత పర్యటించి బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా లక్షలాది ప్రజలను కలిసి మే 7న భారీ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి భారీ బహిరంగ సభలో ప్రవీణ్‌కుమార్‌ను ముఖ్యంత్రి అభ్యర్థిగా ప్రకిటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణకు దళితున్ని ముఖ్యమంత్రి చేసే పార్టీ ఒక్క బిఎస్పి మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్నగౌడ్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు మాతంగి మల్లయ్య, కొండపల్కల సెక్టార్ అధ్యక్షుడు వాసాల భానుచందర్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు



గుర్రం సత్యనారాయణనేత, శంకరపట్నం మండల అధ్యక్షుడు దేవునూరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎదురుగట్ల సంపత్, రేణికుంట సెక్టార్ అధ్యక్షుడు కనకం రఘు, సీనియర్ నాయకులు ఆరెపల్లి వినోద్, అనిల్ పాల్గొన్నారు.

## సుల్తాన్‌పూర్ పల్లె దవాఖానకు జాతీయస్థాయి అవార్డు రావడం పట్ల హర్షం

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ హెల్త్ వెల్నెస్ సెంటర్ పల్లె దావకాఖను జాతీయ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్ ప్రమాణాలు బృందం ఏప్రిల్ 26న సందర్శించి 75 శాతం నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్యాన్ని అందిస్తున్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి జాతీయ నాణ్యత ప్రమాణాల హరత సాధించేందుకు ఎంపికకు అర్హత సాధించింది. జాతీయ ఆరోగ్యమిషన్ ప్రధాన కార్యదర్శి విశాల్ చౌహన్ జాతీయ అవార్డును ప్రకటించారు. అవార్డు రావడానికి కృషి చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్,ఎంపీపీ స్రవంతి,సర్పంచికి వెంకటేశ్వరరావు,సుల్తాన్‌పూర్ వైద్యసిబ్బందికి ఎలిగేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి ఎలిగేడు వైద్యాధికారి నిస్సి క్రిష్ణినా అభినందనలు తెలియజేశారు.




## పదవ తరగలతి ఫలితాల్లో మండల టాపర్స్ వీరే

ఎలిగేడు,ప్రభాతవార్త :



మార్చిలో జరిగిన పదవతరగతి ఫలితాలను బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఫలితాలను విడుదల చేశారు. పదవతరగతి ఫలితాల్లో ఎలిగేడు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి మండల రక్షిత 9.7 శాతం మార్కులు సాధించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ సుల్తాన్‌పూర్ విద్యార్థి ఏ వైష్ణవి 9.7 జిల్లా పరిషత్ దూళికట్ట పాఠశాల విద్యార్థి ఎస్.అక్షర 9.5 శాతం మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు.జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో తెలుగు మీడియం విద్యార్థి ఉత్తీర్ణత సాధించలేదు కష్టపడి చదివి 9.7 శాతం మార్క్కెలు సాధించిన మండల రక్షిత,ఏ. వైష్ణవిని ఎలిగేడు మండల విద్యాధికారి కవితి అభినందించారు.అత్యధిక మార్కులు సాధించిన ఎలిగేడు సుల్తాన్‌పూర్ దూళికట్ట విద్యార్థులను ఎలిగేడు హెచ్ఎం జీవన్‌రెడ్డి,సూల్తాన్‌పూర్ హెచ్ఎం సుదర్శన్ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రుల పుట్టిన ఊరుకు పేరును

## కరాటే విద్యార్థులకు అరటి పండ్ల పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త

ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కల్లూర్‌రోడ్ ప్రాంతంలోని గడి స్కూల్‌లో కరాటే సమ్మర్ స్పెషల్ క్లాస్ కరాటే విద్యార్థులకు అరటి పండ్లను టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, 32వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమ్మర్ హాలిడేస్ కరాటే ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని ఈ కరాటే శిక్షణ తరగతులు అల్లె రమేష్ గత 23 సంవత్సరాలుగా 6వేల



పైగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

## మక్కల కొనుగోలు కేంద్రానికి స్థల పరిశీలన

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



ృతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయుటకు బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో తారుపల్లి వెళ్లే రోడ్డు ప్రక్కన మక్కల కొనుగోలు సెంటర్ కొరకు స్థలాన్ని పరిశీలించారు. రైతులు నాణ్యమైన మక్కలను సెంటర్‌కు తీసుకువచ్చి ప్రభుత్వం ఇచ్చే గిట్టుబాటు ధర క్వింటల్‌కి 1950 రూపాయలకు రైతులు అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్,జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి,ఎఎంసి మార్కెట్ మాజీ చైర్మన్ కొట్టే సుజాత రవి,గ్రామసర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు,రైతు సామాన్య సమితి అధ్యక్షుడు నిదానపురం దేవయ్య, ఓదెల మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కావేటి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వాముల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో బుధవారం శ్రీ రామభక్త అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అత్యంత భక్తి శ్రద్ధలతో హనుమాన్ దీక్ష తీసుకున్న స్వాములకు భిక్ష నిర్వహించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షులు,చింతకుంట విజయరమణారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో హనుమాన్ దీక్ష తీసుకున్న స్వాములకు భిక్ష నిర్వహించడం చేయడం చాలా తృప్తిగా అనిపిస్తుంది. ప్రజలందరూ నిండునూరేళ్ళు,ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఆ ఆంజనేయస్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,హనుమాన్ దీక్ష తీసుకున్న స్వాములకు ఆ హనుమంతుని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ముందస్తుగా పెద్ద హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎండి మునీర్,గజావేన సదయ్య,రావి సాధనందం, బంగారు రమేష్,అరెల్లి సుజాత రమేష్,మాదాసు సతీష్, పొట్యాల మొండెయ్య, రణవేన శ్రీనివాస్,పులి ఇంద్రకరణ్‌రెడ్డి,రణవేన క్రాంతి,ఎండి రహీమ్, గాజుల మోహన్,సబ్బని రాయమల్లు,తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రానికి చెందిన మల్లెత్తుల నరసమ్మ అమరగాని లచ్చువలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తతెలియజేశారు. వీరి వెంట జూలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లోక రవీందర్‌రెడ్డి,గుమ్మడి శంకరయ్య, ఐల రాజయ్య, రాజిరెడ్డిలతో పాటు కులపెద్దలు ఉన్నారు.

# ఈ నెలాఖరులోగా గత సంవత్సరం రబీ సిఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి

- రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేలా అధికారులు చూడాలి
- ధాన్యం డౌన్‌లోడింగ్ వేగవంతంగా జరిగేందుకు రైస్‌మిల్లర్లు సహకరించాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల బ్యూరో, మే 09, ప్రభాతవార్త:** జిల్లాలోని రైస్ మిల్లర్లు గత ఏడాది 2021-22 రబీ సీజన్ పంటకు సంబందించి సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్మాన్ని నెలాఖరులోగా పూర్తి చేయాలని మిల్లర్లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. మంగళవారం పౌర సరపరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సిఎంఆర్ (కస్టం మిల్లింగ్ రైస్) లక్ష్మం మేరకు భారత ఆహార సంస్థకు అందజేత, రబీ దాన్యం కొనుగోలుపై ఐడిఓసి మీటింగ్ హల్‌లో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరపు 2021-22 రబీ సీజన్ పంటలకు సంబందించి సిఎంఆర్ ప్రాసెసింగ్, అప్పగింత లక్ష్యంను భారత ఆహర సంస్థ నెల పాటు పొడిగించిందన్నారు. ఈ నెలలో లక్ష్యం పూర్తి చేయకపోతే మిల్లర్లకు, ప్రభుత్వానికి నష్టం జరగుతుందన్నారు. వచ్చే 20 రోజుల దీనిపై దృష్టి సారించి లక్ష్యం పూర్తి చేయలన్నారు. అలాగే జిల్లాలో రబీ ధాన్యం



కొనుగోలు సజావుగా జరిగేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. దురదృష్టవశాత్తు వర్షాల వలన దాన్యం తడవడం పలితంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి న దుస్థితి వచ్చిందన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను అర్దం చేసుకుంటూ సాద్యమైనంత త్వరగా దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా దాన్యాన్ని సాద్యమైనంత త్వరగా రైస్ మిల్లులకు తరలించేలా చూడలన్నారు. ఏదైనా దాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం పెద్ద ఎత్తున పోగుడడి ఉంటే వెంటనే వెహికల్ కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే క్లియన్ చేయాలని కలెక్టర్ పెర్కోన్నారు. దాన్యం కొనుగోలుతో పాటు ప్రాసెసింగ్ త్వరిగతిన అయ్యేలా రెవెన్యూ అధికారులు అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేయడంలో కీలక పాత్ర వహించాలన్నారు. ఈ నెలలో మొత్తం దాన్యం సేకరణ, ప్రాసెస్‌పై దృష్టి సారించాలని తహసీల్దార్‌లను కలెక్టర్ ఆదేశించారు. దాన్యం డౌన్‌లోడింగ్ వేగంగా జరిగేందుకు రైస్ మిల్లర్లు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జిల్లా పౌర సరఫరాల అదికారి జితేందర్ రెడ్డి, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తహసీల్దార్‌లు, రైస్ మిల్లర్లు, వెహికల్ కాంట్రాక్టర్‌లు పాల్గొన్నారు.

# రూ.4886.92 కోట్లతో 2023-24 ఆర్థిక సంవత్సరానికి వార్షిక రుణ ప్రణాళిక

- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్





**కరీంనగర్ ప్రభాతవార్త:** 2023-24 సంవత్సరానికి రూ.4886.92 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన డిసిసి/డిఎల్ఆర్‌సి సమావేశంలో కలెక్టర్ పాల్గొని 2023-24 వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రుణ ప్రణాళికలో ప్రాధాన్యత రంగాలైన వ్యవసాయం వాణిజ్యం, విద్య, గృహ రుణాలు మౌలిక సదుపాయాలు పునరుత్పాదక రంగాలకు రూ.4886.92 కోట్లు, ప్రాధాన్యత లేని రంగాలకు రూ.2595 కోట్లు కేటాయించినట్లు కలెక్టం తెలిపారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళికలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, పంటల సాగుకు అవసరమైన పెట్టుబడుల కోసం రుణాలు ఎంతగానో ఉపయోగపడుతాయని, పంట ఉత్పత్తి, నిర్వహణ, మార్కెటింగ్ కోసం 216282 మంది రైతులకు రూ.2302.32 కోట్ల మేరకు పంట రుణాలు ఇవ్వనున్నట్లు, వ్యవసాయానికి టర్మ్ లోన్ కింద 9554 మందికి రూ.295.34 కోట్లు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది అన్నారు. వ్యవసాయంతోపాటు అనుబంధ రంగాలకు సంబంధించి 11337 రైతులకు రూ.222.12 కోట్లు, వ్యవసాయ రంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు 1140 మంది రైతులకు రూ.94.99కోట్లు, వ్యవసాయ టర్మ్ రుణాలకు 4432 రైతులకు రూ.664.59 కోట్లు, సూక్ష్మ సంస్థలకు 13873 యూనిట్లకు 277.41 కోట్లు, చిన్న సంస్థలకు 7349 యూనిట్లకు రూ.330.75 కోట్లు, మధ్యతరగతి సంస్థలకు 787 యూనిట్లకు 455.63 కోట్లు రుణాలు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. విద్యారుణాలు కింద 827 మందికి 40.50 కోట్లు, గృహ రుణాల కింద 1772 మందికి 176 కోట్లు, సామాజిక మౌలిక సదుపాయాల కోసం 444 యూనిట్లకు 17.52 కోట్లు, పునరుత్పాదక శక్తి కింద 487 యూనిట్లకు 9.74 కోట్లు, ఇతర ప్రాధాన్యతా లేని రంగాలకు రూ.2595 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ఆయా రంగాలకు కేటాయించిన రుణాలు త్వరతిగతిన మంజూరు చేయాలని బ్యాంకర్లకు కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లీడ్ డిస్టిక్ మేనేజర్ టీవీ సీతా రామాంజనేయులు, నాబార్డ్ ఏజీఎం ప్రకాష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్‌కుమార్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ సతీష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి మనోహర్‌రావు, ఆర్బిఐ ఏజీఎం బేహేరా, ఎస్బిఐ ఏజిఎం రవిశేఖర్, యూబిఐ, కెనరా బ్యాంక్ ఏజిఎంలు, బ్యాంకర్స్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం మండల పరిధిలో 122 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను సిఎం కెసిఆర్ చిత్ర పటంతో కలిపి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలోని పేదలకు పెద్ద దిక్కు లాగా సిఎం కెసిఆర్ నిలుస్తున్నారని, రాష్ట్రంలోపి పేదింటి ఆడబిడ్డల కన్నీరు తుడుస్తూ వారి తలపై అక్షింతలు చల్లి ఆనందం నింపుతున్న పథకం కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు పెంట రాజేష్, దొంత శ్రీనివాస్, బాలరాజ్‌కుమార్, జంగపల్లి సరోజన, బాదె అంజలీ దేవి, కన్నూరి సతీష్, కుమార్, కుమ్మరి శ్రీనివాస్, సాగంటి శంకర్, అయిత శివ కమార్, మేకల సదానందం, ఇంజపురి పులేందర్, రాకం లతా దామోదర్, జనగామ కవిత సరోజిని, నీల పద్మ గణేష్, ఎట్టి జ్యోతి రమేష్ తదితరులున్నారు.




# ఇంటర్ 2023 ఫలితాలలో విజయదుందుబి మోగించిన ట్రినిటి కళాశాలలు







**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** మంగళవారం ప్రకటించిన ఇంటర్ మొదటి, రెండవ సంవత్సర ఫలితాలలో ట్రినిటి కళాశాలలు పెద్దపల్లి, కరీంనగర్ విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి అభినందిస్తూ, చక్కటి ప్రణాళికతో ఉత్తమ దిశానిర్దేశంతో విద్యార్థులు సాధన వల్ల మాత్రమే ఈ ఫలితాలు సాధించడం సాధ్యమైందని తెలియజేశారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపీసీ విభాగంలో కే.నిఖిత 990, ఎం.మానస 990, కే.అభిజ్ఞ 989, కే.వెన్నెల 989, జీ.కీర్తన్‌రెడ్డి 988, టి.మనోజ్ఞ 988, ఎం.అనూప్‌రెడ్డి, జె.రక్షిత 987 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో చంద్రశేఖర్ 989, ఐ.సాయిలక్ష్మిప్రసన్న 989, ఆర్.రిషిత 988, పీ.స్మరణి 988, పి.నాగజ్యోతి 988, వి.తేజశ్రీ 988, అక్షర 985, విఙ్ఞేష్ 985 మార్కులు సాధించారు. ఎంఈసీ విభాగంలో ఆర్.సాత్విక 986 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో సమేర అంజుమ్ 977, పి.ఐశ్వర్య 977, బి.ఆశ 965 మార్కులు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో వి.అశ్రిత, ఎం.శ్రావ్య 467 మార్కులు, జి.హర్షిత, పి.రక్షేత, ఎం.లక్ష్మి ప్రసన్న, జి.మహాలక్ష్మి, ఎస్.అభినయ, ఎస్.గణేష్ 466 మార్కులు, కే.నిస్సి జాస్పర్, వి.హారిక, టి.ప్రనవి, సుహీరా అశ్వాక్, ఆర్.శివాని, ఎం.శ్రీజ, కే.అఖిల, కే.వర్షిని, పి.శ్రీనిధి, పి.ప్రవళిక, బి.ప్రశాంత్ 465 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో ఎన్.గంగాశ్రీ 436 మార్కులు, కే.రాణి 435 మార్కులు, రిదా హర్మనజ్ 434 మార్కులు, బుష్రా అయిమన్, సిహెచ్.శ్రీనిధి 433 మార్కులు, ఏ.వైష్ణవి, అతిఫా నుజహత్ 432 మార్కులు సాధించారు. ఎంఈసీ విభాగంలో కే.పూజ 470 మార్కులు, సీఈసీ విభాగంలో డి.వర్శిని 489, బి.త్రిశ 481 మార్కులు సాధించారు. ఇంటర్ ఉత్తమ మార్కులు సాధించడంతో పాటు ఇటీవల జెఈఈ మెయిన్స్‌లో కూడా మంచి ర్యాంక్స్ సాధించడం జరిగిందని తెలియజేశారు. రాబోయే నీట్, ఎంసెట్‌లో కూడా విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తారని చైర్మన్ తెలియజేశారు. బుధవారం ప్రకటించే ఎస్ఎస్‌సీ ఫలితాలలో 10,9,8,9.7 జీపీఏ సాధించిన విద్యార్థులకు మెరిట్ కాన్సక్షన్ ఇవ్వబడుతాయని తెలియజేశారు. అన్ని బ్రాంచీల ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం, మార్కులు సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించడం జరిగింది. ఈ అద్భుత ఫలితాలకు సహకరించిన అధ్యాపక బృందాన్ని కూడా అభినందించడం జరిగింది.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయఢంకా

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** మంగళవారం ప్రకటించిన ఇంటర్ 2023 ప్రథమ, ద్వితీయ ఫలితాలలో కరీంనగర్ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయఢంకా మ్రోగించారు. మంగళవారం ప్రకటించిన ఫలితాలు శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్‌రెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను బోకేలతో సత్కరించారు. విద్యార్థులు ప్రణాళిక బద్దంగా అభ్యసించి గణనీయమైన మార్కులు సాధించి మెరుగైన ఫలితాలను రాబట్టారు. అంకిత భావంతో కృషి చేస్తే సాధించలేనిది ఏది లేదని నిరూపించారు. ప్రతిభావంతుల వివరాలు రెండవ సంవత్సర ఫలితాలలో ఎంపిసి నందు పి.బిందు 990, బైపిసి నందు జి.రోషిని 989, ఎంఈసీ నందు జి.ఈశ్వర్‌తేజ 983, మొదటి సంవత్సర ఫలితాలలో ఎంపిసి నందు కే.విశ్వహరితాజ్ 466, కె.స్నిగ్ధ 466, కె.అక్షయ 466, బైపీసీ నందు ఎం.సిరివెన్నల 435, ఎంఈసీ నందు టి.హారిక 479, సిఈసి నందు జె.ప్రశాంత్ 491 మార్కులు సాధించారు. అత్యున్నత ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఈ ఘన విజయంలో పాలు పంచుకున్న తమ అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, డీన్ జగన్ మోహన్‌రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాధాకృష్ణ, ఎజిఎం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



# పది ఫలితాల్లో మోడల్ స్కూల్‌దే హవా

**- రామంచ జడ్పీ హైస్కూల్ చివరి స్థానం**

**- ఫలితాల్లో వంద శాతం సాధించని ప్రభుత్వ స్కూల్స్**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** బుధవారం రోజున విద్యా శాఖ ప్రకటించిన పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో చిగురుమామిడి మండలంలో మోడల్ స్కూల్ హవా కొనసాగించింది. గూళ్ళ తేజస్విని 10జీపీఏతో బాటు 100శాతం ఫలితాల్లో మోడల్ స్కూల్ విజయ ఢంకా మోగించింది. మోడల్ స్కూల్లో 99మంది విద్యార్థులు పరీక్ష రాయగా 99మంది ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. ఇక మండలంలో మొత్తంగా 11 ప్రభుత్వ పాఠశాలలు, 03 ప్రభుత్వామోదిత పాఠశాలలకు గాను రెండు సెంటర్లలో కలిపి 269 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 260 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందులో వంద శాతం ఫలితాల్లో ముదిమాణిక్యం, మోడల్ స్కూల్, బొమ్మనపల్లి, రేకొండ, చిన్న ముల్కనూర్ ముందంజలో ఉండగా కస్తుర్బా గాంధీ పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించలేకపోయింది. ఇక రామంచ జిల్లా పరిషత్ హైస్కూల్ లో ముగ్గురు విద్యార్థులు పరీక్షలు రాయగా ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. చిన్న ముల్కనూర్ హైస్కూల్‌లో ముగ్గురు విద్యార్థులు పరీక్ష రాయగా ముగ్గురు ఉత్తీర్ణత సాధించగా, ఇందుర్తిలో 29మంది విద్యార్థులకు గాను కేవలం 25మంది మాత్రమే ఉత్తీర్ణులు అయ్యారు. మూడు ప్రభుత్వామోదిత పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. 10జీపీఏతో బాటు వంద శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలను, కృషి చేసిన ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను, విద్యార్థులను విద్యాధికారి ఈ సందర్భంగా అభినందించారు. మండలంలో ఆరు పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణతలో వెనకంజలో ఉన్నాయి.




## మహిళలకు అండగా జిల్లా షీ టీమ్

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ మండలం అగ్రహారం జెఎన్‌టిహెచ్‌యూ ఇంజనీరింగ్ కళాశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డయల్ 100, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ ప్రేమ్‌దీప్ మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినులు ఆపద సమయంలో డయల్ 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 ద్వారా ఫిర్యాదు చేయవచ్చున్నారు. నేటి కాలంలో బాల బాలికలపై, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఒంటరిగా ప్రయాణిస్తున్న సమయంలో ఏదైనా సమస్యను మౌనంగా భరించకుండా ముందుకు వచ్చి షీ టీమ్‌ను సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. విద్యార్థులు, యువతీ యువకులు సైబర్ క్రైమ్ బారినపడకుండా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోయినట్లయితే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు, డయల్ 100కు సమాచారం అందిస్తే వీలైనంత వరకు డబ్బులు తిరిగి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, షీ టీమ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## గాలివాన భీభత్సం..... నేలమట్టమైన రేకుల షెడ్లు

**- భవాని కాటన్‌మిల్ వైభవ్ కాటన్ మిల్ రేకుల షెడ్లు నేలమట్టం**



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలో గాలివాన భీభత్సం సృష్టించింది. ఆకాల వర్షాలతో రైతులకు కంటి మీద కునుకు లేకుండా అతలాకుతలం చేస్తున్న వానలు ఇప్పుడు మిల్లర్లను కుదిపేసింది. మంగళవారం రాత్రి గాలివాన భీభత్సం సృష్టించి భవాని కాటన్ రేకుల షెడ్డు వైభవ్ కాటన్ మిల్లు రేకుల షెడ్డు సత్యసాయి రైస్‌మిల్ గోడ కూలిపోయి నేలమట్టమయ్యాయి. అకాల భారీ వర్షంతో రోడ్లమీద కల్లాల వద్ద ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దయ్యింది. పూరి గుడిసెలు రేకుల షెడ్లు గాలి భీభత్సనికి నేలమట్టమయ్యాయి. గాలివాన భీభత్సనికి నష్టపోయిన బాధితులకు ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

## తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**- టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింత కుంట విజయరమణా రావు**


**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కేంద్రాల్లో ధాన్యాన్ని తూకం వేసిన వెంటనే రైతుకు రశీదును అందించాలని, రైతులు పండించిన పంటకు తరుగు పేరుతో చేస్తున్న దోపిడీని అరికట్టాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింత కుంట విజయరమణా రావు డిమాండ్ చేశారు. పెద్దపల్లిలోని కమాన్ కూడలి వద్ద బుధవారం టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గంలో అకాల వర్షాలతో వడ్లు తడిసి పోవడంతో రైతులు దిక్కుతోచని స్థితి ఉన్నారని అన్నారు. వర్షానికి తడిచిన, మెలక వచ్చిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం చెప్పిన విధంగా తక్షణమే కొనుగోలు చేయాలని, అలాగే ఐకెపి సెంటర్లలో రైతులు అమ్మకానికి పోసిన వరి ధాన్యం తూకం పెడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఐకెపి కేంద్రాలో జరుగుతున్న అవినీతిని అరికట్టకుంటే, రైతులు పండించిన ధాన్యాన్ని తీసుకొచ్చి ఇంటి ముందు పోసి, కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన



తెలుపుతామని హెచ్చరించారు. ఎల్లప్పుడూ రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, నూగిల్ల మల్లయ య్య, భూషణవేన సురేష్ గౌడ్, కడర్ల శ్రీనివాస్, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, భూతగడ్డ సంపత్, కాల్వల శ్రీనివాస్, ఎస్‌కె.అక్బర్ అలీ, సయ్యుద్ మస్రత్, తుల మనోహర్ రావు తదితరులున్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం మల్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. అలాగే మల్యాల పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించగా విద్యార్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. విశ్వహిందూ పరిషత్ భజరంగ్‌దళ్, స్వామి వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులు తాడూరి వివేక్ 9.2, లోకోజీ వాసవి 9.2, అర్సం శ్రీజ 9.2, మూడపెల్లి రుతిక్ రోషన్ 8.3, లక్క పదుష 8.0లకు శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్తులకు స్వామి వివేకానంద జీవితం సందేశం బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, మధు, దివ్యసాగర్, రాజు, గంగాధర్,అంజయ్య, మహేష్, రాజేందర్, తిరుపతి, ముకేష్ , తదితరులు పాల్గొన్నారు.



## పది ఫలితాలలో సిద్దార్థ విద్యాసంస్థల విజయ కేతనం




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలోని సిద్దార్థ విద్యాసంస్థలు అయిన జ్యోతి,మానస,సూర్య స్కూల్స్ పది ఫలితాలలో జగిత్యాలలోనే అత్యధిక జిపిఎ 10/10 24 మంది సాధించి జిల్లాలోనే నంబర్ 1 గా నిలిచి మరొక సారి సత్తాచాటారు.అంతే కాకుండా 9.8 జిపిఎ 19 మంది సాధించారు.ఈ విద్యా సంస్థలో సంగంకి పైగా విద్యార్థులు 9.0 జిపిఎకిపైగా సాధించడం జిల్లాకే గర్వకారణం.ఈ సందర్బంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ సింగిల్ పేపర్ విధానంలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించడంలో మా విధ్యార్థులు సక్సెస్ అయ్యారని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బోయినపల్లి శ్రీధర్‌రావు,బియ్యాల హరిచరణ్‌రావు, రజితరావు, మౌనికరావు, అజిత, సుమన్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 15 నుండి మండల స్థాయి

# సిఎం కప్ క్రీడా పోటీలు



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలం పద్మనగర్ కస్తూర్బా పాఠశాలలో ఈ నెల 15 నుండి 17 వరకు మండల స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీపీ పడగల మానస అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో క్రీడా పోటీలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ నెల 15 నుండి ప్రారంభమయ్యే క్రీడా పోటీలు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్‌లో పాల్గొనాలనుకునే ఔత్సాహికులు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నుండి తమ వివరాలను ఆపరేటర్‌కు అందజేయాలని సూచించారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం 74.28

**పెగడపల్లి, ప్రభాతవార్త :** ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 74.28 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలం నుండి 245 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 183 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సుద్దపల్లి పాఠశాలకు చెందిన గనంతుల రవి తేజ 9.3, పెగడపల్లి పాఠశాలకు చెందిన మంద అభిరామ్ 9.3 జిపిఎ సాధించి మండల టాప్ స్కోరర్‌గా నిలిచారు.

## ఘనంగా పివి రావు జయంతి వేడుకలు

**పెగడపల్లి, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు మండల అధ్వర్యంలో మాల మహానాడు వ్యవస్థాపకులు పివి రావు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరికట్ల సంజీవ్, పొనగంటి రాజయ్య, బత్తుల ప్రదీప్, మద్దెల సుధీర్, కామాద్రి అరుణ్, చెనల్ల సుమన్, భూపెల్లి యేసురత్నం, కుక్కల జానయ్య, ఏనుగు ప్రభాకర్, చాట్ల నాగరాజు తదితరులు ఉన్నారు.

